కరీంనగర్ సూర్య
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల
గురువారం 22 ఫిబ్రవరి 2024 | 8 పేజీలు



# జాతర ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలి

- అదనపు కలెక్టర్ పి.గౌతమి

సూర్య వేములవాడ



(వివరాలు 2లో)




# టెండర్లు అయ్యేనా "నాగయ్య" ఉత్సవాలు జరిగేనా "శివయ్య"



- ఉత్సవ కమిటీ ఊసే లేదు
- టెండర్లకు ఆహ్వానించిన ముందుకురాని గుత్తేదారులు
- అధికారుల లోపమా గ్రామాల ఆధిపత్యపోరా

సూర్య, రాయికల్

మనసుల మధ్య వైషమ్యాల వల్ల..దేవునికి కూడా కష్టాలు తప్పడం లేదు. టెండర్లు జరిగితే తప్ప ఉత్సవాలు జరుగలేని పరిస్థితి నెలకొంది. ఆ ఆలయంలో. మహాశివ రాత్రి సమీపిస్తున్న ఆలయ పాలకమండలి ఏర్పాట్లు లేదు, ఆలయానికి వచ్చే ఆదాయానికి ఆసరలేదు. ఓ పక్క మహాశివరాత్రి పర్వదినం సమీపిస్తుంటే, మరోపక్క అది ,కారుల అజమాయసి లేకపోవడం, గ్రామాల మధ్య వైశ్యామ్యాలు పొడచూపడంతో ఆలయం టెండర్లు కొన సాగేనా, ఉత్సవాలు జరిగేనా అనే చర్చ మండల వ్యాప్తం గా కొనసాగు తుంది. వివరాల్లోకి వెళితే రాయికల్ మండలంలో ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్య శైవ క్షేత్రమై న కొత్తపేట శ్రీ రాజరాజేశ్వర నాగాలయంలో ప్రతి ఏటా మహాశివరాత్రి పర్వదిన వేడుకలు ఎంతో వైభవోపేతంగా జరుగుతాయి. కాగ మహాశివరాత్రి రాత్రి పర్వదినానికి నెల నుండి (మిగతా 2లో)

# చెర వీడిన వలస పక్షులు

- గల్ఫ్ జైల్లో మగ్గిన రాజన్న సిరిసిల్ల జిల్లా వాసులు
- 18 ఏండ్ల జైలు జీవితం అనంతరం స్వదేశానికి
- మాజీ మంత్రి, సిరిసిల్ల శాసనసభ్యులు కేటీఆర్ చొరవతో క్షమాభిక్ష
- తమ వారిని కలుసుకొని కన్నీళ్ళ పర్యంతమైన కుటుంబ సభ్యులు
- బాధితులకు విమాన టికెట్లను ఏర్పాటు చేసిన కేటీఆర్





సూర్య రాజన్న సిరిసిల్ల.

రాజన్న సిరిసిల్ల జిల్లా కు చెందిన వలస జీవులకు ఎట్టికేలకు గల్ఫ్ చెర వీడింది. చేయని తప్పుకు 18 ఏళ్లుగా జైలు శిక్ష అనుభవిస్తున్న బడుగు జీవులు జైలు నుండి విడుదలై సొంత గూటికి చేరుకున్నారు. పొట్ట చేత పట్టుకొని ఉపాధి వేటలో ఎడారి బాట పట్టిన బడుగు జీవులు గత 18 సంవత్సరాలుగా గల్ఫ్ జైళ్లలో మగ్గిపోయారు. నాలుగు రాళ్లు వెనకేసుకొని కుటుం బాన్ని ఆనందంగా చూసుకుంటామనుకున్న వలస కార్మికులు 18 సంవత్సరాలుగా గల్ఫ్ జైళ్లలో చిక్కుకుపోయారు. భాష రాక, భావం తెలియకక తమ వారంటూ (మిగతా 2లో)



# సింగరేణిలో 485 పోస్టులకు నోటిఫికేషన్లు వేయండి

- ఈ ఏడాది వెయ్యి మందికి సింగరేణిలో కారుణ్య నియామకాలు
- ఈ నెల 26న కొత్త గూడెంలో సోలార్ ప్లాంట్ ను ప్రారంభించనున్న భట్టి విక్రమార్క
- సింగరేణి అభివృద్ధి, సంక్షేమ కార్యాక్రమాలపై ఉప ముఖ్యమంత్రి భట్టి సమీక్ష

సూర్య, సెంటినరీ కాలనీ

సింగరేణి కాలరీస్ లో ఖాళీగా ఉన్న 317 డైరెక్ట్ రిక్రూట్మెంట్ పోస్టులను, అలాగే 168 ఇంటర్నల్ రిక్రూట్మెంట్ పోస్టులను



తక్షణమే భర్తీ చేసేందుకు వీలుగా నోటిఫికేషన్లు సిద్ధం చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సింగరేణి ఛైర్మన్ అండ్ ఎం.డీ బలరామ్ నాయక్ ను ఆదేశించారు. సింగరేణి లో కారుణ్య నియామక ప్రక్రియను వేగంగా చేపట్టాలని, ఈ ఏడాదిలో కనీసం వెయ్యి మంది వారసులకు ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. సింగరేణి కాలరీస్ ఆధ్వర్యంలో చేపట్టాల్సిన అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాలపై బుధవారం సచివాలయంలో సింగర్రేణి సంస్థ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్, డైరెక్టర్(పర్సనల్) (మిగతా 2లో)

# ఇంటర్, పది పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

- మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు నిషేధం
- వివిధ శాఖల అధికారులతో సమీక్షలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్

సూర్య రాజన్న సిరిసిల్ల.

ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆయా శాఖల అధికారులను అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఖీమ్యా నాయక్ ఆదేశించారు. ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షల నిర్వహణపై సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని తన చాంబర్లో వివిధ శాఖల అధికారులతో అదనపు కలెక్టర్ మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ మాట్లాడుతూ పరీక్ష కేంద్రాలను శుభ్రం చేయించాలని, తాగునీటి వసతి కల్పించాలని, వైద్య సిబ్బందిని అందుబాటులో ఉంచాలని సూచించారు. వైద్య సిబ్బంది (మిగతా 2లో)



# టెండర్లు అయ్యేనా"నాగయ్య"..ఉత్సవాలు జరిగేనా..శివయ్య.?

(మొదటి పేజీ తరువాయి)

రెండు నెలల ముందుగానే ఆలయ పాలకమండలిని నియమించి, ఆలయంలో పలు రకాల ఆదాయ వనరులకు టెండర్లు నిర్వహించి, భక్తులకు అన్ని వసతులకు ఏర్పాట్లు పూర్తి చేయాల్సి ఉండగా ఇప్పటికీ నూతన పాలకమండలి నియమించకపోగా టెండర్లు సైతం మూడు దఫాలుగా వాయిదా పడడంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఆలయ ఏర్పాట్లు తార్కానమిస్తున్నాయి. రాయికల్ మండలంతో పాటు మల్లాపూర్, మేడిపల్లి, సారంగాపూర్, జగిత్యాల, ఖానాపూర్ మండలాల నుండి సైతం పెద్ద సంఖ్యలో ఇట్టి ఆలయానికి భక్తులు మహాశివరాత్రి పర్వదినాన పెద్ద ఎత్తున తరలివచ్చి మొక్కులు చెల్లించుకుంటారు.ఇలాంటి ప్రసిద్ధిగాంచిన శైవ క్షేత్రానికి దేవాదాయ శాఖ అధికారుల అజమాయి షి కొరవడం,పర్యవేక్షణ లోపంతో ఆలయంలో మహాశివరాత్రి జాతర ఏర్పాటు అస్తవ్యస్తంగా మారాయి. పెద్ద సంఖ్యలో భక్తులు తరలి రావడం,వారికి అన్ని రకాల వసతులు సమకూర్చుడానికి ఆర్థిక వనరులు పెద్ద ఎత్తున అవసరం ఉండడంతో ఆలయానికి వచ్చే ఆదాయం లేక అర్చకులు,ఆలయ అధికారులు తలలు పట్టుకుంటున్నారు.

**ఆలయ ఉత్సవ పాలకమండలి ఊసే లేదు..**

ప్రతి ఏడాది మహాశివరాత్రి పర్వదినానికి ముందు ఆలయ నూతన ఉత్సవ పాలక మండలి సభ్యులను నియమించి,ఉత్సవ కమిటీ చైర్మన్ సైతం నియమించాల్సి ఉండగా ఇప్పటికీ నూతన పాలకమండలి లేకపోవడంతో ఆలయ అభివృద్ధి అంతంతమాత్రంగానే కొనసాగుతుంది.గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో గత రెండేళ్ల క్రితం ఆలయ పాలకమండలి నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేసి,మళ్లీ నేటి వరకు నూతన పాలక మండలి ఏర్పాటు చేయకపోవడంపై సర్వత్ర విమర్శలు వినిపిస్తున్నాయి.అధికారులకు తోడు ఆలయ పాలకమండలి ఉంటే ఆలయ అభివృద్ధి నిర్విరామంగా కొనసాగుతుందని భక్తులు పేర్కొంటున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు స్పందించి ఉత్సవ కమిటీని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**టెండర్లకు ఆహ్వానించిన ముందుకు రాని గుత్తేదారులు..**

ఆలయంలో శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని మరియు ఆలయానికి సంబంధించిన ఆర్థిక వనరులకు మూడు దఫాలుగా బహిరంగ టెండర్ నోటీసు వెలువరించిన గుత్తేదారులు ముందుకు రాకపోవడంతో టెండర్లు నిలిచిపోయాయి. ఆలయానికి సంబంధించిన ఆర్థిక వనరులైన లడ్డు ప్రసాదం,పులిహోర,టెంకాయం,బెల్లం విక్రయం,అలాగే కొబ్బరి ముక్కలు పోగు చేసుకోవడం,అలాగే ఆలయానికి సంబంధించిన ఐదు ఎకరాలలో మామిడి తోట పంట వేలం కు గత నెలలో 22,30, ఫిబ్రవరి 8 తేదీలలో బహిరంగ టెండర్ వేలం పాటలకు దరఖాస్తులు ఆహ్వానించినప్పటికీ,గుత్తేదారులు ఎవరు ముందుకు రాకపోవడంతో మళ్లీ ఈనెల 27న బహిరంగ టెండర్లు నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో విక్రం తెలిపారు.కానీ టెండర్లలో గుత్తేదారులు తక్కువ వేలం పాటలకు రావడం అలాగే ఇరు గ్రామాల మధ్య సమన్వయ లోపం వల్ల టెండర్లు తరచూ వాయిదా పడుతున్నట్లు సమాచారం.

**ఇరు గ్రామాల మధ్య "పేరు" సమస్య టెండర్లు నిలిచిపోవడానికి కారణం.?**

దశాబ్దాల నుండి ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రమై కొత్తపేట శ్రీ రాజరాజేశ్వర నాగాలాయం గా విలసిల్లుతున్న ఆలయానికి మీరు గ్రామాల మధ్య నెలకొన్న పేరు సమస్యతోనే ఆలయ అభివృద్ధి కుంటుపడుతుందని చర్చ జోరుగా కొనసాగుతుంది. కొత్తపేట శివాజీ నగర్ వడ్డెర కాలనీ రెండు గ్రామాలు కలిసి ఒకే గ్రామంగా ఉండి ఆలయ అభివృద్ధికి ఇరు గ్రామాల నాయకులు, ప్రజలు విశేషంగా కృషి చేశారు.గత ప్రభుత్వం కొత్తపేట గ్రామంలో నుండి వడ్డెర కాలనీని శివాజీ నగర్ గ్రామంగా ఏర్పాటు చేయడంతో ఆలయం పై తమకు కూడా హక్కులు ఉన్నాయని,తమ గ్రామ పేరు ఆలయ బోర్డుపై రాయాలని శివాజీ నగర్ వడ్డెర కాలనీ గ్రామస్తులు పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు.కానీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఒకసారి ప్రభుత్వ గెజిట్ తో వచ్చిన ఉత్తర్వులను ఉన్నత స్థాయి అధికారుల చొరవతో మాత్రమే మార్చగలమని,సంబంధిత స్థానిక ఆలయ అధికారులు శివాజీ నగర్ గ్రామస్తులకు తెలిపినట్లు సమాచారం.కానీ నేటికీ ఆలయ బోర్డుపై శివాజీ నగర్ పేరు లేకపోవడంతో అట్టి గ్రామస్తుల ఒత్తిడి వల్ల గుత్తేదారులు టెండర్లకు రాలేకపోతున్నట్లు విశ్వసనీయ సమాచారం.

**ఉన్నత అధికారుల చొరవతోనే సమస్యకు పరిష్కారం దేవాదాయ ఇన్స్పెక్టర్ రవికిషన్.**

కొత్తపేట నాగాలయంలో పలు టెండర్లకు దరఖాస్తులు ఆహ్వానించామని,కానీ ఇరు గ్రామాల మధ్య నెలకొన్న పేరు సమస్యతోనే టెండర్లు వాయిదా పడుతూ వస్తున్నాయని దేవాదాయ శాఖ డివిజనల్ పరిశీలకులు రవి కిషన్ అన్నారు. ఇరు గ్రామాల మధ్య సమన్వయ లోపం వల్ల ఆలయ అభివృద్ధి కుంటు పడుతున్నదని,ఇరు గ్రామాల ప్రజలు కలిసికట్టుగా సమన్వయంతో ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని ఆయన పేర్కొన్నారు.ఆలయ బోర్డుపై శివాజీ నగర్ గ్రామస్తుల విన్నపం మేరకు పేరు రాయాలంటే కమిషనర్ ఉత్తర్వులు తప్పనిసరి అని,శివాజీ నగర్ గ్రామస్తులు దేవాదాయ శాఖ కమిషనర్ ను కలిసి సమస్య పరిష్కారంకు కృషి చేయాలని, దీనికి ఇరు గ్రామాల ప్రజలు కలిసికట్టుగా సహకరించుకుంటేనే ఆలయ అభివృద్ధి జరుగుతుందని ఆయన అన్నారు.ఈనెల 27న పోలీస్ బందోబస్తు మధ్య తప్పనిసరిగా టెండర్లు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఇరు గ్రామాల ప్రజలు కలిసికట్టుగా ముందుకు సాగి ఆలయ అభివృద్ధికి కృషిచేసి ఐక్యతను చాటాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదని మండల ప్రజలు కోరుతున్నారు.

# ఇంటర్, పది పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి)



వద్ద మాత్రలు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు సిద్ధంగా పెట్టుకోవాలని, పరీక్షలు నిర్వహించే రోజుల్లో ఆర్టీసీ వారు బస్‌లను సమయానుకూలంగా నడిపించాలని, సెస్ అధికారులు విద్యుత్ కోతలు లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. పరీక్ష పత్రాలు పోలీస్ బందోబస్తు మధ్య తరలించాలని, చీఫ్ సూపరింటెండెంట్ గదిలో సీసీ కెమెరాలు ఉండాలని అదనపు కలెక్టర్ తెలిపారు.

**-గంట ముందే చేరుకోవాలి**

ఇంటర్మీడియట్ పరీక్షలు ఈ నెల 28 వ తేదీ నుంచి మార్చి 19 వ తేదీ వరకు నిర్వహించనున్నారని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ తెలిపారు. పరీక్షలు ఉదయం 9.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు నిర్వహిస్తారని వివరించారు. ఫస్ట్ ఇయర్ విద్యార్థులు 4609 మంది, సెకండియర్ విద్యార్థులు 3934 మంది హాజరు కానున్నారని వెల్లడించారు. జిల్లాలోని మొత్తం 18 సెంటర్లలో పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే పదో తరగతి పరీక్షలు మార్చి 18 వ తేదీ నుంచి ఏప్రిల్ 2వ తేదీ దాకా నిర్వహించనున్నారని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ తెలిపారు. పరీక్షలు ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు నిర్వహిస్తారని వివరించారు. మొత్తం విద్యార్థులు 6475 మంది హాజరు కానున్నారని వెల్లడించారు. జిల్లాలోని మొత్తం 35 సెంటర్‌లలో పరీక్షలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థులు పరీక్ష సమయానికంటే గంట ముందే చేరుకోవాలని, మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు వెంట తీసుకురావద్దని సూచించారు. సమావేశంలో డీఈఐఓ మోహన్, డీఈఓ రమేష్ కుమార్, డీపీఓ వీర బుచ్చయ్య, మిషన్ భగీరథ ఈఈ జానకి, డిప్యూటీ డీఎంహెచ్ఓ డా.శ్రీరాములు, స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ మహేష్ బాబు, సెస్, పోస్టల్, పోలీస్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో 485 పోస్టులకు నోటిఫికేషన్లు వేయండి

(మొదటి పేజీ తరువాయి)

ఎన్.వి.కె.శ్రీనివాస్, ఇతర అధికారులతో డిప్యూటీ సీఎం ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటి సీఎం మాట్లాడుతూ ఉద్యోగాల నియామక ప్రక్రియ చాలా పారదర్శకంగా ఉండాలన్నారు. పరీక్షల్లో ఏలాంటి అవకతవకలు జరిగినా ఉపేక్షించేది లేదన్నారు. నోటిఫికేషన్ల ప్రక్రియ పకడ్బందీగా ఉండాలని సూచించారు. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి సింగరేణి ఉద్యోగ మేళ లో ఇచ్చిన హామీ మేరకు వారసుల వయోపరిమితిని 35 ఏళ్ల నుంచి 40 ఏళ్లకు పెంచే విషయంలో వీలైనంత త్వరగా సానుకూల నిర్ణయం తీసుకోవాలని చెప్పారు. సింగరేణి కార్మికుల కోసం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తో ఏలాంటి ప్రీమియం చెల్లించనవసరం లేకుండా చేసుకున్న రూ.కోటి ప్రమాద బీమా అవగాహన ఒప్పందం పురోగతి గురించి ఆరా తీశారు. ప్రమాదభరితమైన బొగ్గు రంగంలో పనిచేస్తున్న 43 వేల మంది ఉద్యోగులకు కోటి రూపాయల ప్రమాద బీమా అందించడం ద్వారా వారి కుటుంబాలకు ఆర్థిక భద్రత ను కల్పించిన వారమవుతామని తెలిపారు. ఇప్పటి వరకు కోల్ ఇండియాలోనూ ఇలాంటి ఒప్పందం లేదని, త్వరలో మిగిలిన బ్యాంకుల తోనూ ఈ ప్రమాద బీమా సౌకర్యాన్ని కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని సీ.ఎండి బలరామ్ ఉప ముఖ్యమంత్రికి వివరించారు. కోటి ప్రమాద బీమాపై కార్మికులకు అవగాహన కల్పించాలని డిప్యూటి సీఎం సూచించారు. సింగరేణి ఆధ్వర్యంలో కొత్తగూడెంలో నిర్మించిన 10.5 మెగావాట్ల సోలార్ ప్లాంట్ను ఈ నెల 26వ తేదీన ఆవిష్కరణకు ఏర్పాట్లు చేయాలని డిప్యూటి సీఎం సింగరేణి అధికారులను ఆదేశించారు. సింగరేణి ఆధ్వర్యంలో చేపట్టిన మిగిలిన సోలార్ ప్లాంట్లను త్వరగా పూర్తి చేయాలన్నారు. సింగరేణి ఉద్యోగులు, అధికారుల సౌకర్యార్థం హైదరాబాద్ లో నిర్మించతలపెట్టిన అతిథి గృహం భూమి పూజ కార్యక్రమానికి ఏర్పాట్లు చేయాలన్నారు. త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం తరఫున హాజరై శంకుస్థాపన చేస్తామన్నారు. సింగరేణి కార్మికుల సంక్షేమం కోసం సహకారం అందించేందుకు ప్రభుత్వం సంసిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఇదే కాకుండా గోదావరిఖని, మంచిర్యాల కార్మికులకు సురక్షిత మంచినీరు అందించేందుకు వీలుగా చేపట్టిన ర్యాపిడ్ గ్యావిటీ ఫిల్టర్లను ప్రారంభించడానికి సిద్ధం చేయాలన్నారు. ఈ వేసవిలో విద్యుత్ డిమాండ్ ఎక్కువగా ఉండే అవకాశం ఉన్న నేపథ్యంలో బొగ్గు ఉత్పత్తి, రవాణాలపై రోజువారీ సమీక్ష నిర్వహించాలని ఆదేశించారు. థర్మల్ విద్యుత్ కేంద్రాలకు బొగ్గు కొరత లేకుండా చూడాలన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశాల మేరకు సింగరేణిలో ఖాళీగా ఉన్న 317 డైరెక్ట్, 168 ఇంటర్నల్ పోస్టులకు గురువారం నోటిఫికేషన్ల ను జారీ చేస్తున్నామని ఆసంస్థ ఛైర్మన్ అండ్ ఎండీ శ్రీ ఎన్.బలరామ్ వెల్లడించారు. డిప్యూటీ సీఎం తో భేటీ అనంతరం హైదరాబాద్ సింగరేణి భవన్ లో డైరెక్టర్లతో సమావేశం నిర్వహించారు. వారసుల వయోపరిమితిని 40 ఏళ్లకు పెంచే ప్రతిపాదనలపై అన్ని చర్యలు తీసుకోవాలని డైరెక్టర్ (పర్సనల్) ఎన్.వి.కె. శ్రీనివాస్ ను ఆదేశించారు. కొత్తగూడెం సోలార్ ప్లాంట్ ప్రారంభం పనులను, అలాగే హైదరాబాద్ అతిథి గృహం భూమి పూజ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు.

# చెర వీడిన వలస పక్షులు

లేని ఎడారి రాజ్యంలో చేయని తప్పుకు శిక్ష అనుభవించారు. ఎట్టకేలకు బుధవారం తమ సొంత గూటికి చేరుకొని భార్యా పిల్లలను కలుసుకొని కన్నీటి పర్యంతమయ్యారు. దుబాయ్ జైలులో మగ్గిన జిల్లా వాసులను విడిపించడంలో మాజీ మంత్రి,ప్రస్తుత సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావుది ప్రత్యేక పాత్ర. కేటీఆర్ ప్రత్యేక చొరవ చూపి బాధితులను విడిపించేం దుకు గత దశాబ్ద కాలంగా కృషి చేస్తున్నారు. చందుర్తి మండలానికి చెందిన గోళం నాంపల్లి, శివరాత్రి హనుమండ్లు, కొనరావుపేట గ్రామానికి చెందిన దండుగుల లక్ష్మణ్,పెద్దూర్ గ్రామానికి చెందిన శివరాత్రి మల్లేశం, రవి అనే ఇద్దరు అన్నదమ్ములు 18 ఏళ్ల క్రితం దుబాయ్ కి వెళ్ళారు. వెళ్లిన ఆరు నెలల అనంతరం నేపాల్ కు చెందిన బహదూర్ సింగ్ అనే వాచ్మెన్ హత్యకు గురయ్యాడు. అక్కడే పని చేస్తున్న జిల్లా వాసులు ఈ ఐదుగురు కేసులో ఇరుక్కున్నారు భాష సరిగా రాకపోవడంతో పోలీసులకు ఏం చెప్పారో తెలియదు కానీ నేరం రుజువు కావడంతో దుబాయ్ కోర్టులో మొదట పదేళ్లు జైలు శిక్ష వేశారు. అనంతరం అప్పిలుకు వెళ్ళగా కోర్టు 25 ఏళ్ల శిక్ష విధించింది. దుబాయ్ చట్టాల ప్రకారం హత్యకు గురైన వ్యక్తి కుటుంబ సభ్యులు క్షమా భిక్ష పెడితే విడుదల అవకాశం ఉండగా 2011లో ఎమ్మెల్యే కేటీఆర్ చొరవ తీసుకొని ఒకసారి నేపాల్ కూడా వెళ్లి వచ్చారు. నేపాల్ లో మృతుడు బహదూర్ కుటుంబ సభ్యులతో లాయర్ అనురాధ, ఇతర ప్రతినిధుల సహకారంతో క్షమాభిక్ష పై సంతకాలు చేయించారు. వారికి ఆర్థికంగా కేటీఆర్ పదిహేను లక్షల రూపాయల చెక్కును అందించారు. అప్పుడే దుబాయ్ లో చట్టాలు మారడంతో విడుదల గగనమైంది.వీరి క్షమాభిక్ష పిటిషన్ దుబాయ్ కోర్టు కొట్టి వేసింది. సెప్టెంబర్ లో అప్పటి మంత్రి కేటీఆర్ దుబాయ్ కోర్టులో బాధిత కుటుంబ సభ్యులతో మళ్ళీ కేసు వేయించడం, కేంద్ర విదేశాంగ శాఖ సహకారంతో దుబాయ్ రాజు అపాయింట్మెంట్ సాధించి ఈ కేసులో క్షమాభిక్ష కోరడం కోసం మంత్రి దుబాయ్ లో అక్కడి అధికారులతో సమీక్షించారు. చివరికి కేటీఆర్ ప్రయత్నాలు ఫలించి బాధితులు ఒక్కొక్కరు జైలు నుంచి విడుదలవుతున్నారు. రెండు నెలల క్రితం దుబాయ్ జైల్ నుండి కోనరావుపేట మండలానికి చెందిన దండుగుల లక్ష్మణ్ విడుదల కాగా రుద్రంగి మండలం మనాల గ్రామానికి చెందిన శివరాత్రి హన్మంతు రెండు రోజుల క్రితం విడుదలై ఇంటికి చేరుకున్నారు.ఈ నెల21 న విడుదలైన పెద్దూర్ గ్రామానికి చెందిన శివరాత్రి మల్లేశం, రవి అనే ఇద్దరు అన్నదమ్ములు సొంత ఇంటికి చేరుకొని భావోద్వేగాలకు గురయ్యారు. జైల్లో ఉన్న తమ వారిని తీసుకురావడానికి మాజీ మంత్రి కేటీఆర్ అనేక ప్రయత్నాలు చేసి సఫలం అయ్యారని, అతనికి మేము జీవితాంతం రుణపడి ఉంటామాని బాధితుల కుటుంబ సభ్యులు తెలిపారు. కాగా జైలు నుంచి విడుదలై ఇంటి బాట పడుతున్న వలసి జీవులందరికీ మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ సొంత ఖర్చులతో విమాన టికెట్లను ఏర్పాటు చేసి తన ఔదార్యాన్ని మరోసారి చాటుకున్నారు.

# జాతర ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలి

**- అదనపు కలెక్టర్ పి.గౌతమి**

**సూర్య వేములవాడ**

రాజన్న ఆలయంలో నిర్వహించనున్న మహాశివ రాత్రి జాతర ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ పి.గౌతమి ఆదేశించారు. బుధవారం ఆలయ అధికారులతో కలసి గుడి చెరువు పార్కింగ్ స్థలం, ఆలయ ప్రాంగణంలో చేపడుతున్న మహాశివరాత్రి జాతర ఏర్పాట్లను ఆమె క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. మహాశివరాత్రి జాతర ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేసి భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని సూచించారు. ముఖ్యంగా త్రాగునీరు, పారిశుద్ధ్య నిర్వహణ, పటిష్టమైన క్యూలైన్ల నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు, పార్కింగ్ స్థలాల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఆమె వెంట ఆలయ ఈఓ కృష్ణప్రసాద్, మున్సిపల్ కమీషనర్ అన్వేష్, ఆలయ ఈఈ రాజేష్, ప్రోటోకాల్ పర్యవేక్షకులు శ్రీరాములు, ఎడ్ల శివ, తదితరులు ఉన్నారు.

# భక్తుల కోలాహలం మధ్య ప్రారంభమైన జాతర

## - ఊరేగింపుతో గద్దెకు చేరిన సారలమ్మ

**సూర్య, హుజురాబాద్**

తెలంగాణ గ్రామీణ ప్రాంతాల ప్రజల ఆరాధ్య దేవతలైన సమ్మక్క - సారలమ్మ జాతర బుధవారం హుజురాబాద్ పట్టణ శివారులోని రంగనాయకుల గుట్ట వద్ద భక్తుల కోలాహలం మధ్య ప్రారంభమైంది. జాతర మొదటి రోజు సాంప్రదాయం ప్రకారం తెనుగువాడ లోని శ్రీ సారలమ్మ దేవాలయం నుండి పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి పట్టు వస్త్రాలు అమ్మవారికి సమర్పించారు. అనంతరం కుల పెద్ద మనుషులు, భక్తులు జాతర కమిటీ సభ్యులు అమ్మవారిని ఊరేగింపు మధ్య సారలమ్మ దేవాలయం నుండి శివశత్తుల పూనకాల మధ్య రంగనాయకుల గుట్ట వద్దకు తీసుకొని వెళ్లారు.



గద్దె వద్దకు సారలమ్మ రావడంతో భక్తులు పారవశ్యంతో సారలమ్మను గద్దె వద్దకు వచ్చి దర్శించుకుని మొక్కులు అప్పుజెప్పారు. జాతర సందర్భంగా జాతర కమిటీ చైర్మన్ మూగల రాజిరెడ్డి, ఇతర డైరెక్టర్లు, అధికారులు భక్తులకు కావలసిన ఏర్పాట్లను పర్యవేక్షించారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు నిర్వహించారు. మున్సిపల్ సిబ్బంది జాతర పరిసరాలను శుభ్రం చేశారు. టౌన్ సీఐ బొల్లం రమేష్ ఆధ్వర్యంలో పోలీసులు కట్టుదిట్టమైన ఏర్పాట్లను చేశారు.

**జూపాకలో....**

హుజురాబాద్ మండలం జూపాక గ్రామ శివారులో బుధవారం సమ్మక్క - సారలమ్మ జాతరలో భాగంగా పూజారులు సారలమ్మ అమ్మవారిని ప్రత్యేక పూజలు నిర్వహించి గద్దె వద్దకు తీసుకొని వచ్చారు. సారలమ్మ గద్దెకు రావడంతో భక్తులు అమ్మవారిని దర్శించుకోవడానికి బారులు తీరారు. జాతర వద్ద కమిటీ చైర్మన్ డైరెక్టర్లు ఏర్పాట్లు చేశారు.

## నాలా ధ్వంసం చేస్తున్న వారిపై కమిషనర్ కు ఫిర్యాదు

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని 7 వ వార్డు పాత రిజిస్ట్రేషన్ ఆఫీస్ ఎదురుగా నాలాపై వేసిన సిమెంట్ బిల్లలు తరచుగా అతి లోడుగా వుండే వాహనాల వల్ల ధ్వంసం అవుతున్నాయని, వారిపై చర్య తీసుకోవాలని పలువురు బుధవారం మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య కు ఫిర్యాదు చేశారు. పట్టణంలోని పాత రిజిస్ట్రేషన్ ఆఫీసు ఎదురుగా మూలమలుపు వద్ద నాలా మీద స్థానికులు ఏర్పాటు చేసుకున్న సిమెంట్ బిల్లలపై స్థానికంగా ఉన్న కూల్ డ్రింక్స్ గోదాం యజమాని పెద్ద పెద్ద లారీలు లోడ్ తో తీసుకువచ్చి నిర్లక్ష్యంగా వాటిపై నిలుపుతుండడంతో అవి విరిగి మోరిలోనే పడి మురుగు నీరు వెళ్లేందుకు ఆటంకం కలుగుతుందని, దీనిపై స్థానికులు స్థానిక 7వ వార్డు కౌన్సిలర్ దగ్గరకు వెళ్లి ఎన్ని సార్లు గోదాం యజమానికి చెప్పిన పట్టించుకోవడం లేదని వారు ఆరోపించారు. గతంలో కౌన్సిలర్ నాలుగు దఫాలుగా మోరి పై పిల్లర్లను మరమ్మతులు చేయడం జరిగిందని, అయినా పెద్ద పెద్ద వాహనాలు ఉదయం నుండి సాయంత్రం వరకు రోడ్డుపై మూడు కాలువపై పెడుతుండడంతో వచ్చిపోయే వాహనదారులకు, వాడ ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని అన్నారు. మోరిపై ఉన్న పిల్లర్లు విరిగిపోవడంతో రాత్రి గమనించగా పలువురు అందులో పడి గాయాలకు గురికావాల్సి వస్తుందని, ఇప్పటికైనా సదరు గోదాం యజమానిపై చర్యలు తీసుకొని వార్డు ప్రజలకు న్యాయం చేయాలని, మున్సిపాలిటీ ఆస్తులను కాపాడాలని, 7వ వార్డుకు చెందిన వార్డు ప్రెసిడెంట్ సదానందం, నాయకులు కారంకంటి రవీందర్, యు. రాజేశం, లక్ష్మీనారాయణ, సురేష్, మనోహర్, రాములు ఫిర్యాదులో పేర్కొన్నారు.

## ఆపదలో అండగా నిలిచిన రెడ్డిపల్లి మాజీ సర్పంచ్

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన మహమ్మద్ అజ్జు అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ పోతుల నర్సయ్య బుధవారం వెళ్లి పార్థివ దేహానికి నివాళులు అర్పించి మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. తక్షణ సహాయం నిమిత్తం రూ. 2 వేలు మృతుని భార్యకు అందించి తన ఉదార స్వభావాన్ని చాటుకున్నారు. మాజీ సర్పంచ్ వెంట రాజు, ఉయ్యాల రాజు తదితరులు ఉన్నారు.

## మాథ్స్ టాలెంట్ టెస్ట్ లో వీనాధరి విద్యార్థుల ప్రతిభ

**సూర్య, చొప్పదండి**



భారతీయ గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా శ్రీనివాస రామానుజన్ ఫౌండేషన్ నిర్వ హించిన రాష్ట్ర స్థాయి గణితం, సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో వీణాధారి విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనబరిచారు. 8వ తరగతి విద్యార్థి కూన సాత్విక్ రాష్ట్ర స్థాయిలో 4వ ర్యాంకు సాధించగా, 3వ తరగతి చదువుతున్న అనుమాండ్ల నైనీషా, జాతరకొండ సాక్షిత్ జిల్లాలో వరుసగా 2, 3వ ర్యాంకులు సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ తిప్పర్తి శ్రీనివాస్ తెలిపారు. అలాగే జి. శ్రేయ 10వ తరగతి విద్యార్థిని, 7వ తరగతి విద్యార్థి వై.రంజిత్‌కుమార్, 6వ తరగతి విద్యార్థి ఇ.సంతోష్, 4వ తరగతి విద్యార్థులు ఎం.శ్రేయాన్ష్, ఎ.దీక్షితలు జిల్లా కన్సోలేషన్ బహుమతులు అందు కున్నారని తెలిపారు. హైదరాబాద్‌లోని రవీంద్రభారతి ఆడిటోరియంలో అవార్డు ప్రదానోత్సవం జరిగిందన్నారు.మాజీ ఐఏఎస్ అధికారి, లోక్‌సత్తా పార్టీ జాతీయ కన్వీనర్ జయప్రకాష్ నారాయణ చేతుల మీదుగా ఈ అవార్డు అందుకున్నట్లు పేర్కొన్నారు. పాఠశాలలో జరిగిన అభినందన సభలో కరస్పాండెంట్ తిప్పర్తి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధతో చదివి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు గౌరవం తీసుకురావాలని సూచించారు.



## సైన్స్ ఒలంపియాడ్ ఫౌండేషన్ లో సెయింట్ జార్జ్ విద్యార్థుల ప్రతిభ

**సూర్య,కరీంనగర్ రూరల్**

సైన్స్ ఒలంపియాడ్ ఫౌండేషన్ లో సెయింట్ జార్జ్ విద్యార్థులు ప్రతిభ చాటి బంగారు పతకాలు సాధించి నట్లు చైర్మన్ డా.పి. ఫాతిమా రెడ్డి తెలిపారు, బుధవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులను చైర్మన్ ఫాతిమా రెడ్డి విద్యార్థులను అభినందించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరీంనగర్లోని సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల సీబీఎస్ఈ లో సైన్స్ ఒలంపియాడ్ ఫౌండేషన్ వారు అక్టోబర్ లో ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ ఒలంపియాడ్, నవంబర్ లో నేషనల్ సైన్స్ ఒలంపియాడ్ డిసెంబర్ లో ఇంటర్నేషనల్ మాథమాటిక్స్ ఒలంపియాడ్లు నిర్వహించడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా విద్యార్థులు బహుసంఖ్యలో రాసి ఇంటర్నేషనల్ ఇంగ్లీష్ ఒలంపియాడ్ లో చాతుర్య(8వ), లోకేష్ (9వ) %డ% సైవర్ధన్(9వ)లు, నేషనల్ సైన్స్ ఒలంపియాడ్ లో నేహశ్రీ (9వ) మరియు ఇంటర్నేషనల్ మాథమాటిక్స్ ఒలంపియాడ్ లో సిరి(5వ), సాధ్వి(6వ), హన్సిక్ (9వ) విద్యార్థులు గోల్డ్ మెడల్స్ సాధించి 2వ లెవెల్ కి వెళ్లడం జరిగిందన్నారు,విద్యార్థులు బహు పోటీ పరీక్షలకు సన్నదం కావాలని, పోటీ పరీక్షలు రాయడం ద్వారా విద్యార్థులకు సమయపాలన, క్లిష్టమైన ప్రశ్నలు తెలుసుకోవడం, పోటీతత్వానికి అలవాటుపడటం మొదలగునవి అనుభవం పొందుతారని తెలిపారు, ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు,

## సత్యం గౌడ్ కవితా సంకలనం ను ఆవిష్కరించిన ఏసిపి

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణానికి చెందిన మానవ విలువల పరిరక్షణ జాతీయ అధ్యక్షులు, ప్రజా కవి, రచయిత, వ్యక్తిత్వ వికాస నిపుణులు, ఆధ్యాత్మికవేత్త నాగుల సత్యం గౌడ్ రచించిన ఆధ్యాత్మిక కవితా సంకలనాన్ని బుధవారం హుజురాబాద్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ జీ తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రజాకవి సత్యం గౌడ్ ఏసిపి శ్రీనివాస్ జీ ని పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏసిపి శ్రీనివాస్ జీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు చట్ట పరిధిలో మెదిలి ప్రశాంతమైన జీవితాన్ని గడపాలన్నారు. మనం ఏర్పరచుకున్న విలువలను కాపాడుకుంటూ, విలువైన పౌరులుగా ఎదగాలని అన్నారు. అనంతరం ఆధ్యాత్మికవేత్త సత్యం గౌడ్ మాట్లాడుతూ భారత ప్రతి పౌరుడు అంటరాని స్వార్థాన్ని వదులుకొని, సేవాభావాన్ని అలవర్చుకొని సమాజసేవలో భాగస్వాములు కావాలని అన్నారు. ముఖ్యంగా విద్యార్థులు, యువత చెడు వ్యసనాలకు, ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉంటూ, నవభారత నిర్మాణానికి పునాదిగా నిలవాలని అన్నారు. ప్రతి ఒక్కరూ దేశభక్తిని, మనస్సాక్షిని పెంపొందించుకోవాలని అన్నారు. ఎవరికి హాని కలిగించకపోవడం లోనే మానవజన్మ ధన్యం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ డాక్టర్ తడికమల్ల శేఖర్, రామచంద్రం, వసంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఏ సి పి ని కలిసిన మున్సిపల్ చైర్మన్

**సూర్య జమ్మికుంట**



హుజురాబాద్ ఏసిపి గా నూతన బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్ జి ని జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు మర్యాద పూర్వకంగా కలిశారు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు గతంలో ఈ ప్రాంతంలో పనిచేసినందున శాంతి భద్రతల విషయంలో అందరి సహకారం తీసుకొని విజయవంతం కావాలని ఆకాంక్షించారు

## ఊరేగింపుతో గద్దెకు చేరుకున్న సారలమ్మ

**సూర్య జమ్మికుంట**



సమ్మక్క సారక్క జాతరలో భాగంగా జమ్మికుంట పట్టణ పరిధిలో కేశపూర్ గ్రామ సమీపంలో నిర్వహిస్తున్న వేడుకల్లో భాగంగా బుధవారం సారలమ్మ గద్దెకి చేరుకుంది స్థానిక పోచమ్మ గుడి నుండి డప్పు చప్పుళ్లు మేళతాళాలు భారీ ఊరేగింపు నడుమ అమ్మవారిని ఆహ్వానించారు సాంప్రదాయ పూజారులతోపాటు మున్సిపల్ చైర్మన్ రాజేశ్వరరావు పలువురు కౌన్సిలర్లు నాయకులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు ఊరేగింపు అనంతరం అమ్మవారికి పూజలు జరిపి ప్రతిష్ట చేశారు అనంతరం మున్సిపల్ చైర్మన్ మొక్కులు చెల్లించుకున్నారు

## సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో వైద్య శిబిరం

**సూర్య, జమ్మికుంట రూరల్:**




జమ్మికుంట మండలం గండ్రపల్లి గ్రామంలో గల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల (బాలికలు)లో వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కుడిసియ ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్య సేవలను నిర్వహించారు. గురుకుల పాఠశాలలోని విద్యార్థినులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఆరోగ్య పరీక్షలు నిర్వహించడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, సీజనల్ డిసీజెస్, వేసవికాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల మీద, డ్రై డే మీద అవగాహన కల్పించారు. చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్న విద్యార్థులకు ఉచితంగా మందులు అందజేశారు. ఈ వైద్య శిబిరంలో ఎం.ఎల్.హెచ్.పి డాక్టర్ హిమ బిందు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శంకర్ రెడ్డి, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ మంజుల, సూపర్ వైజర్ స్వరూప, ఆరోగ్య శాఖ సిబ్బంది మణెమ్మ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలి

### - జేడీఎస్

**సూర్య, హుజురాబాద్**

రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని జనతాదళ్ ( సెక్యులర్ ) పార్టీ జేడీఎస్ రాష్ట్ర కార్యదర్శి వడ్లూరి వాసు అన్నారు. బుధవారం హుజురాబాద్ లో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయకపోవడంతో ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువత తీవ్ర నిరాశకు లోనవుతున్నారని, నోటిఫికేషన్ జాప్యం వల్ల నిరుద్యోగులకు ఏళ్లు గడుస్తున్నాయి తప్ప ఉద్యోగాలు రావడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే నోటిఫికేషన్ విడుదల చేయాలని, నోటిఫికేషన్ లో ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే వారికి వయోపరిమితి పెంచాలని నిరుద్యోగుల పక్షాన రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా వీడ్కోలు సమావేశం

**సూర్య, వీణవంక**

వీణవంక మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ రాజిరెడ్డి ఆధ్వర్యంలో వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎస్ఐ వంశీకృష్ణ హాజరై మాట్లాడుతూ రానున్న పరీక్షలలో మంచి ఉత్తీర్ణత సాధించి కన్న తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. యువత చెడు మార్గంలో కాకుండా మంచి మార్గం లో నడవాలని కోరారు. ప్రిన్సిపాల్ రాజిరెడ్డి మాట్లాడుతూ పిల్లలకు మంచి పునాది ఇవ్వడంలో 100శాతం కృషి చేశామని, వారు గొప్పఎత్తులకు ఎదిగి తమ పేరుని నిలబెట్టాలని వారి ఆశ భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# అఖిల భారత విద్యార్థుల సదస్సును విజయవంతం చేయండి

## - ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు పేట భాస్కర్

**సూర్య -కోరుట్ల**

కేంద్ర ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేస్తు విద్యా కాషాయకరణ కార్పొరేటీకరణను ప్రేరేపిస్తూ శాస్త్రీయ విద్య స్థానంలో మనువాద సిద్ధాంతాన్ని అమలు పరిచేదిశలో నూతన జాతీయ విద్యా విధానం 2020 ని తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నదని తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు, భారత్ బచావో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పేట భాస్కర్ ఆరోపించారు. బుధవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సదస్సుకు సంబంధించిన పోస్టర్లను,కరపత్రాలను ఓయూ, కేయూ విద్యార్థి సంఘాల నాయకులతో కలిసి పేట భాస్కర్ ఆవిష్కరించారు. ఈసందర్భంగా పేట భాస్కర్ మాట్లాడుతూ నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని ఈనెల 25, 26 తేదీలలో హైదరాబాద్లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సదస్సు నిర్వహిస్తున్నట్లు బుద్ధి జీవులు మేధావులు, ప్రొఫెసర్లు వివిధ విద్యార్థి



సంఘాల నాయకులు విద్యార్థులు రెండు రోజులపాటు ఈ సదస్సులో పాల్గొని %చీజూ%-2020 వలన బడుగు బలహీన అణగారిన వర్గాలకు విద్య వ్యవస్థలో జరిగే నష్టాలను ఈ చర్చలో వివరిస్తారని పేట భాస్కర్ తెలిపారు. ఉస్మానియా యూనివర్సిటీ ఫిలాసఫి పరిశోధక విద్యార్థి అజాద్ మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి కేంద్రంలో ఉన్న మోడీ సర్కారు విద్యారంగాన్ని అస్తవ్యస్తం చేశారనీ, న్యూ ఎడ్యుకేషన్ పాలసీ -2020తో పాటు నూతన విద్యా పాఠ్య ప్రణాళిక-2023ను తీసుకొచ్చి స్వేచ్ఛ, సమానత్వం,లౌకికతత్వం అనే రాజ్యాంగ విలువల స్థానంలో మనుధర్మన్ని అమలుచేసే ప్రయత్నము చేస్తున్నారని డార్విన్ సిద్ధాంతాన్ని తొలిగిస్తాం ,హెడ్గేవర్ పాఠాన్ని ప్రవేశ పెడతాం అని చెప్తున్నారని పెద, మధ్య తరగతి వర్గాల విద్యార్థులకు విద్యను దూరం చేసే ఇలాంటి ప్రయత్నంలో దేశ వ్యాప్త విద్యార్థులందరిని ఏకం చేసి సమాన శాస్త్రీయ విద్య కావాలని, అంద విశ్వసలను పెంచే విద్య విధానాలు వెనక్కి తీసుకోవాలని అజాద్ డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో భారత్ బచావో జిల్లా కో - ఆర్డినేటర్ పిట్టల నారాయణ, జిల్లా సలహాదారు మహ్మద్ షేక్, ప్రజాసంఘాల జేఏసీ జిల్లా అధ్యక్షులు బోనగిరి మల్లారెడ్డి, టిఏవైఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గజ్జెల రాజు,మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు మ్యాదరి శ్రీవారి, భారత్ బచావో జిల్లా కౌన్సిల్ సభ్యులు రాజాగౌడ్, చిట్యాల అన్వేష్, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు అక్రమ్,ముసేప్ విద్యార్థి సంఘాల రాష్ట్ర నాయకులు శ్రావణ్, గణేష్, నాగరాజు, జయసూర్య, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.




# పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ

**సూర్య ఇబ్రహీంపట్నం**



ఇబ్రహీంపట్నం మండల కేంద్రం , ఎర్దండి గ్రామాలలో ఎన్ ఆర్ ఈ జి ఎస్ ఫండ్స్ నుండి సీ సీ రోడ్ల నిర్మాణానికి టిపీసీసీ డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావు బుధవారం భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బాశెట్టి రాధ,గణేష్, జిల్లా యూత్ కాంగ్రెస్ మీడియా కోఆర్డినేటర్ కూన రాకేష్, ఆదివాసీ నాయకపోడ్ జిల్లా ఉపాధ్యక్షులు బంక శ్రీనివాస్ , మల్లాపూర్ మండల అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి , తెలంగాణ ఫిషర్మన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ, మాజీ డైరెక్టర్ కల్లెడ గంగాధర్, కాంగ్రెస్ నాయకులు కూన గోవర్ధన్ , గుండోల్ల వెంకటగిరి ,గుర్రాల దశరథ్ , దేసెట్టి గంగరాజన్న,రెబ్బస్ మల్లేష్, బసెట్టీ గంగారెడ్డి పాల్గొన్నారు.

# సైబర్ నేరం పై తక్షణమే పిర్యాదు..

# 2,47,300/- రూపాయల రికవరీ

**- బాధితులు1930 లేదా డయల్ 100 కి తక్షణమే ఫిర్యాదు చేయండి.**

**- జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి:**



జిల్లాలో గతంలో జగిత్యాల టౌన్, మెట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన రెండు వేరు వేరు సైబర్ క్రైమ్ నేరాల్లో బాధితులకు 2,47,300/- రికవరీ చేసి బాధితులకు ఇవ్వడం జరిగిందని జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు. సైబర్ నేరాల్లో మోసపోయామని గ్రహించిన బాధితులు వెంటనే 1930కి కాల్ చేసి పోలీస్ స్టేషన్ సంప్రదించగా కేసు నమోదు చేసి ఆ యొక్క కేసును సైబర్ టీంకు అప్పగించగా వెంటనే స్పందించిన సైబర్ క్రైమ్ టీం అ అమౌంట్ ని బ్యాంక్ లో హోల్డ్ చేసి బాధితులకు రికవరీ చేసి ఇవ్వడం జరిగిందన్నారు. నేరగాళ్ళ వలలో పడి ఎవరైనా నగదును నష్టపోతే వెంటనే సైబర్ హెల్ప్లైన్ నంబర్ 1930 లేదా డయల్ 100 కు చేయవచ్చని లేదా (www.cybercrime.gov.in) వెబ్ సైట్ ద్వారా సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్లో ఫిర్యాదు చేయవచ్చని తక్షణ ఫిర్యాదుతో పోగొట్టుకున్న నగదును తిరిగి పొందడానికి అవకాశం ఉంటుంది అన్నారు. ఫిర్యాదు అందిన తరువాత సంబంధిత పోలీసు అధికారులు త్వరితగతిన పరిశీలించి, ధృవీకరించి అట్టి విషయాన్ని బ్యాంకులకు మరియు ఏ వాలెట్ ద్వారా నగదును కోల్పోయారో ఆ యాజమాన్యానికి పంపి కోల్పోయిన నగదును నేరగాళ్లకు చెందకుండా తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పి తెలిపారు. సైబర్ నేరం ఛేదించడంలో కీలక పాత్ర వహించి బాధితులకు డబ్బులను రికవరీ చేయడం లో కీలక పాత్ర పోషించిన సైబర్ క్రైమ్ డిఎస్పీ డివి రంగారెడ్డి, ఎస్ఐ జి.దినేష్, సైబర్ క్రైమ్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

# పొలాస లాలితమాత ఆలయంలో ప్రత్యేక పూజలు

**సూర్య జగిత్యాల టౌన్**



ఇటీవల జగిత్యాల జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి,హైదరాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రాష్ట్ర ప్రభుత్వ విప్, ధర్మపురిఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ త్వరగా కోలుకుని ప్రజాసేవలో నిమగ్నం కావాలని జగిత్యాల జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు, ఎన్నం కిషన్ రెడ్డి లలితమాత అమ్మవారిని వేడుకున్నారు. జగిత్యాల రూరల్ మండలం పొలాసలోని 108 శ్రీచక్ర లలితమత ఆలయంలో బుధవారం ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ ఆరోగ్యం కుదుటపడాలని కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో సుహాసినిలు ప్రత్యేక పూజలు చేయగా ఆలయ పూజారి పాలేపు అజయ్ శర్మ లక్ష్మణ్ కుమార్గోత్ర నామాధులతో అర్చన చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ లలితమాత ఆలయ ఫౌండరీ చైర్మన్ చెల్లం స్వరూప, పెద్ది అశ్విని, వుటూరి కల్యాణి, సత్తయ్య, మహేందర్, శ్రీనాథ్, రాజేశం, మహేష్, అమర్, మహిళలు పాల్గొన్నారు.

# బిజెపి పట్టణ నూతన కార్యవర్గం ఎన్నిక

**సూర్య, కోరుట్ల టౌన్**



కోరుట్ల పట్టణ భారతీయ జనతా పార్టీ నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నట్లు బిజెపి పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్ ప్రకటనలో తెలిపారు. ప్రధాన కార్యదర్శిగా చెట్లపల్లి సాగర్, ఉపాధ్యక్షులుగా ఆది పెల్లి మహేష్ గౌడ్ ఎర్ర రాజేందర్, కంఠం ఉదయ్ ఉరుమడ్ల హరీష్ ఒల్లోజి నగేష్, కార్యదర్శులుగా రాజేందర్, రాజేశం, రాజశేఖర్, ఓం ప్రకాష్, అశోక్, హేమలత, కోశాధికారిగా గుద్దేటి రాజేందర్, అలాగే 10 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# ఎమ్మెల్సీకి లైబ్రరీ నిరుద్యోగుల వినతి

**సూర్య జగిత్యాల**



జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నివాసం ఇందిరా భవన్ లో లైబ్రరీ నిరుద్యోగులు వారి సమస్యలపై బుధవారం వినతి పత్రం అందజేశారు. నూతన జాతీయ విద్య విధానం ప్రకారం ప్రతి ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో ఖచ్చితంగా గ్రంథపాలకులను నియమించాలని, డిఎస్సిలో లైబ్రేరియన్ పోస్టులు కలిపి నోటిఫికేషన్ విడుదల చెయాలి అని లైబ్రేరియన్ నిరుద్యోగులు ఎమ్మెల్సీకి ఇచ్చిన వినతి పత్రం లో కోరారు. వారి వెంట జిల్లా సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఆకుల నాగరాజు ఉన్నారు

# విద్యార్థులతో పోలీస్ అవగాహన సదస్సు

**సూర్య మేడిపల్లి**



మండల కేంద్రములోని స్థానిక మోడల్ స్కూల్లో పదవ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులతో బుధవారం రోజు ఎస్ ఐ శ్యామ్ రాజ్ మాట్లాడుతూ విద్యార్థులకు ర్యాగింగ్ వాటి పరిణామాలు,గంజాయి,డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు వాడటం వలన కలిగే దుష్పరిణామాలు,వాటి నిర్మూలన, డయల్ 100,రోడ్ సేఫ్టీ గురించి, షీ టీమ్,సైబర్ క్రైమ్ మోసాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ రాజేందర్,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కోరుట్ల మోటార్ వెకిల్ ఇన్స్పెక్టర్ గా ఎం.శ్రీనివాస్

**సూర్య- కోరుట్ల**



కోరుట్ల మోటార్ వెకిల్ ఇన్స్పెక్టర్ గా ఎం.శ్రీనివాస్ భాద్యతలు స్వీకరించారు. ఆయనను బుధవారం కోరుట్ల లారీ, వ్యాన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఇక్కడి నుండి బదిలీపై వెళ్లిన రంజిత్ కుమార్ ను లారీ వ్యాన్ అసోసియోషన్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసోసియోషన్ అధక్షులు ఎండీ అన్వార్, సభ్యులు ఎండీ వాజిద్ ,ఆనంద్,అహ్మద్ ,ఆరిఫ్, మజహర్,ఒమేర్ పాల్గొన్నారు.

# ఆర్.టి.ఐ ప్రచార వేదిక జిల్లా ఉపాధ్యక్షుడిగా రాగం రమేష్

**సూర్య జగిత్యాల అర్బన్**



సమాచార హక్కు చట్టం ప్రచార వేదిక జగిత్యాల జిల్లా ఉపాధ్యక్షుడిగా రాగం రమేష్ నియమితులయ్యారు. బుధవారం జిల్లా కేంద్రంలో జరిగిన వేదిక సర్వసభ్య సమావేశంలో సభ్యులందరూ ఏకగ్రీవంగా రమేష్ ను ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు కృషి చేస్తానని అన్నారు. తనను జిల్లా ఉపాధ్యక్షుడిగా నియమించిన అధ్యక్షుడు జవ్వాజి రవీందర్, ప్రధాన కార్యదర్శి పిల్లి బాలకృష్ణ, పట్టణ అధ్యక్షుడు వై శ్రీనివాసరావు లకు రమేష్ కృతజ్ఞతలు తెలిపారు. రమేష్ ఎంపిక పట్ల పలువురు సమాచార హక్కు చట్టం కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.

# విజిలెన్స్ అండ్ మానిటరింట్ కమిటి సభ్యుల ఎంపికకు దరఖాస్తుల ఆహ్వానం

**సూర్య జగిత్యాల**

జగిత్యాల జిల్లా స్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటి నాన్-అఫీషియల్ 5 మంది, ఎస్సి ఎస్టీలకు చెందిన ముగ్గురు నాన్-అఫీషియల్ సభ్యులు స్వచంద సేవా సంస్థలతో సంబందాన్ని కలిగి ఉన్న ఎస్సి, ఎస్టీ లు కాకుండా ఇతరుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు జిల్లా షెడ్యూల్ద్ కులాల అభివృద్ధి అధికారి కే. రాజ్ కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు తమ బయో డేటా ఫారం తో పాటు వారు ఎస్సి, ఎస్టి లకు చేసిన సేవలతో కూడిన ఆధారాలు, పేపర్ క్లిప్పింగ్స్, ఫోటోలు, స్వచ్చంద సేవ సంస్థలకు సంబంధించిన ఆధారాలతో పాటు పూర్తి చేసిన దరఖాస్తులను జిల్లా షెడ్యూల్డు కులాల అభివృద్ధి అధికారి కార్యాలయము, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం, మొదటి అంతస్తు, రూమ్ నెం. 127 లో ఈ నెల 29 లోగా సమర్పించాలన్నారు. దరఖాస్తుదారులు పోలీస్ ఫైల్ ల ప్రకారం వ్యక్తికి క్రైం రికార్డు లేదని ఖచ్చితంగా నిర్ధారించుకోవాలని, పోలీసు రికార్డుల ప్రకారము ఎలాంటి ఎఫ్ఐఅర్ నమోదై ఉండకూడదన్నారు. అభ్యర్థులు గ్రాడ్యుయేషన్ కనీస అర్హత కలిగి ఉండాలన్నారు. ఒక వ్యక్తి రెండు పర్యాయాలు పదవి కాలానికి మించి ఉండకూడదని, ఒక పదవి కాలం 3 సంవత్సరాలు ఉంటుందన్నారు.

# వివాహ వేడుకలో పాల్గొన్నా సుజిత్ రావు

**సూర్య -కోరుట్ల**

కోరుట్ల శివసాయి గార్డెన్లో బుధవారం టి పి సి సి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావురేగుంట గ్రామానికి చెందిన బండి ఎంబేర్ గౌడ్ కూతురు జాగృతి-భాస్కర్ గౌడ్ల వివాహానికి హాజరై నూతన వధువు వరులను ఆశీర్వదించారు. వారితో పాటు కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.



# అంగన్వాడీ కేంద్రంలో టీకా పంపిణీ

**సూర్య జగిత్యాల అర్బన్:**



జగిత్యాల పట్టణం కృష్ణానగర్ లో గల అంగన్ వాడి కేంద్రంలో 9 నెలల నుండి ఐదు సంవత్సరాల వరకు గల పిల్లలకు విటమిన్ ఎ ద్రావణం పంపిణీ చేశారు. అప్పుడే పుట్టిన పిల్లల నుండి ఐదు సంవత్సరాల పిల్లలకు టీక గురించి అవగాహన కల్పించి వాటి ఉపయోగాలని తెలిపి, సమయానుసారంగా అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి టిటి ఇంజక్షన్లు తీసుకోవాలని తద్వారా శిశువులు ఆరోగ్యంగా ఉంటారని తెలిపి వచ్చిన బాలింతలకు పిల్లలకు ఇంజక్షన్లు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం పద్మ ఆశా వర్కర్ సంధ్య, వసంత, అంగన్వాడి టీచర్ స్వప్న, తల్లిదండ్రులు, వార్డు సభ్యులు ఆడెపు సత్యం పాల్గొన్నారు.

# సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లు పరిశీలించిన ఏసిపి..

**సూర్య-పెద్దపల్లి రూరల్**

మండలం లోని తుర్కల మద్దికుంట గ్రామంలో జరిగే సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను ఏ సిపి గజ్జి కృష్ణ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏ సిపి జాతర కమిటి సభ్యుల తో ఏర్పాట్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏసిపి మాట్లాడుతూ జాతర జరిగే ఆవరణలో భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు పటిష్ట భద్రత ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.. జాతర లో పోలీసుల నిరంతరం పర్యవేక్షణ ఉంటుందని అన్నారు. ఆయన వెంట సీఐ కృష్ణ ఎస్సై మల్లేష్ వైస్ ఎంపీపీ జాతర కమిటీ చైర్మన్ ముత్యాల రాజయ్య, ప్రధాన కార్యదర్శి



ముత్యాల వెంకటస్వామి, కోశాధికారి కనకట్ల హనుమంతు, ఉపాధ్యక్షులు సందనవేన తిరుపతి, బ్రాహ్మణపల్లి లక్ష్మీ నరసయ్య, సహాయ కార్యదర్శి దాడి నరసయ్య, ప్రచార కార్యదర్శి చిట్టేటి రాజిరెడ్డి, చిల్లోజు రాజేశం, కార్యవర్గ సభ్యులు అక్క పెల్లి సారయ్య, ఈదునూరి భూమయ్య , వార్డు సభ్యులు చంద్రయ్య, తిరుపతి గ్రామ పెద్దలు సంపత్ రెడ్డి , కొండ భూమయ్య, మామిడి లక్ష్మయ్య , ముక్కెర లక్ష్మయ్య, స్వామి, మొండయ్య , ఐలయ్య శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

**ఎంపిడీవో సందర్శన....**

ఎంపిడిఓ శ్రీనివాస్ గౌడ్ పెద్దపల్లి మండలం తుర్కలమద్దికుంట గ్రామ శివారులో జరుగుతున్న సమ్మక్క సారలమ్మ జాతర ప్రాంగణంలో ఏర్పాట్లను పరిశీలించారు. అమ్మవార్లకు ఎంపిడిఓ పూజలు చేశారు. ఈ సందర్భంగా జాతర కమిటీ సభ్యులు ఎంపిడిఓను ఘనంగా సన్మానించారు. ఆయన వెంట ఏపీవో రమేష్ బాబు, జాతర కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

## గ్రామాల అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వం ఎజెండా

### - ఎంపీపీ కొండ శంకర్

**సూర్య మంథని రూరల్**



మంథని మండలం ఏక్లాస్ పుర్ గ్రామంలో బుదవారం ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మంజూరీ చేయించిన మెటల్ రోడ్డు గొర్రె శ్రీనివాస్ ఇంటినుండి మెడవాగు దారి 20 లక్షలు, సుమారుగా 600 మీటర్లు , మొతుకురి సత్తయ్య ఇంటి నుండి బండి లింగయ్య ఫీల్డ్ వరకు 20 లక్షలు 600 మీటర్లు మెటల్ రోడ్డు నిర్మాణ పనులు ఎంపీపీ కొండా శంకర్ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం ఎజెండా అని వారు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పేద బడుగు బలహీన వర్గాలు మంత్రి శ్రీధర్ బాబు కృషి వల్ల అభివృద్ధి చెందుతాయని ఆయన పేర్కోన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఐలి ప్రసాద్ పిఎసి సి చైర్మన్ కొత్త శ్రీనివాస్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎరుకల ప్రవీణ్ ఏఎన్టియుసి జాతీయ కార్యదర్శి పేర వేన లింగయ్య యాదవ్ మంథని నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు మం థని సత్యం గ్రామ ఎంపీటీసీ చైతన్య ప్రభాకర్ రెడ్డి గ్రామ మాజీ సర్పంచ్ చెన్నవేన సదానందం యాదవ్ గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డు శ్రీని వాస్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాధారపు నితీష్ ఎస్సీ సెల్ గ్రామ అధ్య క్షులు బూడిద రమేష్ యాదవ సంఘం అధ్యక్షులు దండిగా సమ్మయ్య సీని యర్ కాంగ్రెస్ మంథని శ్రీనివాస్ భద్రపు శ్రీనివాస్ జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఆరెల్ల కిరణ్ గౌడ్ గ్రామ సీనియర్ నాయకులు కటేకొల్ల కొము రయ్య యాదవ్ కందుల శ్రీనివాస్ రెడ్డి ఎడ్ల లింగయ్య యూత్ కాంగ్రెస్ నాయకులు జంజెర్ల రాకేష్ రాజేష్ పంచిక హర్షవర్ధన్ గంధం రాజు రైతులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ పోందనున్న అధికారికి ఆత్మీయ సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**

సెంటినరీ కాలనీ లోని జీఎం కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో సర్వే జనరల్ మేనేజర్ గా విధులు నిర్వహిస్తూ, ఈ నెల 29న ఉద్యోగ విరమణ పొందనున్న పీ.శశికాంత్ రవి ని ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకరరావు, ఏపీఏ ఇంఛార్జి జీఎం కొలిపాక నాగేశ్వరరావు లతో పాటు ఇతర అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిఎం లు మాట్లాడుతూ పీ.శశికాంత్ రవి సింగరేణి సంస్థలో 36 సంవత్సరాల పాటు వివిధ పదవుల్లో విధేయతతో, అంకిత భావంతో అందించిన సేవలు అందరికీ ఆదర్శమన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం వారి శేష జీవితం ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో గడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్లు పీ.ఎలీషా, సీతారామం, ఎస్వోటు జీఎం జీ.రఘుపతి, ఫైనాన్స్ ఎజీఎం పీ.శ్రీనివాసులు, ప్రాజెక్ట్ అధికారి ఎన్.రాధాకృష్ణ, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సి.హెచ్.వెంకటరమణ, ఏరియా సర్వే అధికారి జైనులబద్దిన్, ఐఈడీ డీజీఎం కే.చంద్రశేఖర్, పర్సనల్ మేనేజర్ ఎం. రవీందర్ రెడ్డి, పర్యావరణ అధికారి పీ.రాజారెడ్డి, ఏరియా సెక్యూరిటీ అధికారి ఇ.లక్ష్మీనారాయణ, ఐటీ ఆర్.రాజేశ్వరి, ఎస్టేట్స్ ఎస్.శ్యామల లతో పాటు ఇతర విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.



## పెద్దపల్లిలో అగ్నిప్రమాదం..

### - సకాలంలో స్పందించిన అగ్నిమాపక సిబ్బంది..

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పెద్దపల్లి పట్టణంలోని హనుమాన్ నగర్ లోనీ ఓ ఇంట్లో బుధవారం అగ్ని పమాదం సంభవించింది. సకాలంలో అగ్నిమాపక అధికారి డి. శ్రీనివాస్, సిబ్బందితోపాటు ఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకురావడంతో పెను ప్రమాదం తప్పింది. హనుమాన్ నగర్ లోని ఒక పెంకుటింట్లో ప్రమాదవశాత్తు అగ్ని ప్రమాదం సంభవించింది. వెంటనే సమాచారం అందుకున్న ఫైర్ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని మంటలు వ్యాప్తి చెందకుండా సుమారు గంట పాటు శ్రమించి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. ఈ ప్రమాదంలో సుమారు 5 లక్షల రూపాయల నష్టం వాటిల్లినట్టు ఇంటిలో అద్దెకు ఉంటున్న ధారావేనా రవి, దర్శనాల సంజీవ్ తెలిపారు. పెద్దపల్లి అగ్నిమాపక సిబ్బంది మహమ్మద్ సిరాజుద్దీన్, పి.చంద్రయ్య, కే.శ్రీనివాస్, పి.నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

## "గంట" దంపతులకు పాత్రికేయుల సన్మానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



మండలంలోని కల్వచర్ల మాజీ సర్పంచ్ గంట పద్మ, ఉమ్మడి కమాన్పూర్ మాజీ జెడ్పిటిసి వెంకట రమణారెడ్డి దంపతులను రామగిరి పాత్రికేయ బృందం బుధవారం సన్మానించారు. విజయవంతంగా గ్రామ సర్పంచ్ గా విశేషమైన సేవలు అందించడం పట్ల గంట దంపతులను ప్రెస్ క్లబ్ సభ్యులు పోలు మధు, సూత్రం శ్రీధర్, సురేష్, కిరణ్, ప్రవీణ్ శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.

## వనదేవతలకు మొక్కులు చెల్లించుకున్న తాహసిల్దార్

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని పెగడపల్లి, పెద్దరాతుపల్లి, మీర్జంపేట గ్రామాలలో జరిగే శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను తాహసిల్దార్ జాహెద్ పాషా పరిశీలించారు. ఈ సందర్భంగా వనదేవతలకు తాహసిల్దార్ జాహెద్ పాష తో పాటు మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ కాంగ్రెస్ నాయకులు మొక్కులు తీర్చుకున్నారు. మీర్జంపేట జాతరలో ఏర్పాటుచేసిన మెడికల్ క్యాంపును పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. జాతర లో రెవెన్యూ సిబ్బంది అప్రమత్తంగా ఉండి భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు జరగకుండా చూడాలన్నారు. ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే తనకు సమాచారం అందించాలన్నారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు రాజనవేన సదయ్య, మాజీ సర్పంచ్ మాదాసి సతీష్, ఆర్ఐ ఉదయశ్రీ, రెవెన్యూ సిబ్బంది మహేష్ ,దాసరి విష్ణు తదితరులు ఉన్నారు.

## చేతి పంపు మరమ్మత్తు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం బేగంపేట లోని 11 వార్డు ఆదర్శ నగర్ లో గల చేతి బోరు చెడిపోగ ప్రజలు ఇబ్బందులు పడుతుండగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు, తాజా మాజీ వార్డ్ మెంబర్ మాదాసు శ్రీనివాస్ గమనించి బుధవారం మరమ్మత్తు చేయించి ప్రజలకు వినియోగంలోకి తెచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి అల్లి రామ్మోహన్, కాంగ్రెస్ నాయకులు తాజా మాజీ వార్డు మెంబర్ మాదాసి శ్రీనివాస్, నాంపెల్లి చంద్రయ్య, పందిల్ల నారాయణ, తోటపెల్లి రమేష్, తదితరులు పాల్గొన్నారు.




## ఎంపీపీ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎంపీడీవో శ్రీనివాస్...

**సూర్య-పెద్దపల్లి రూరల్**



పెద్దపల్లి ఎంపీపీ బండారి స్రవంతి శ్రీనివాస్ ను ఎంపీడీఓ గుణ్ణాల శ్రీనివాస్ బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందించారు. ఇక్కడ బాధ్యతలు నిర్వహించిన ఎం రాజు ములుగు జిల్లాకు బదిలి కాగా ఆయన స్థానంలో సిద్దిపేట నుండి శ్రీనివాస్ పెద్దపెల్లి ఎంపీడీవో గా వచ్చారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మండలం లోని పలు అభివృద్ధి పనులపై చర్చించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సుదర్శన్, సూపరిండెంట్ రామ్మోహన్, సీనియర్ అసిస్టెంట్ వెంకటరమణ, తదితరులు ఉన్నారు.

## సూరయ్య పల్లి అభివృద్ధికి నిధులు మంజూరు

**సూర్య మంథని రూరల్**



మంథని మండలం సూరయ్య పల్లి గ్రామానికి ఈజీఎస్ నిధులనుండి రూ.39 లక్షలు తెలంగాణ రాష్ట్ర ఐటి, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు నిధులు మంజూరు చేయడం పట్ల మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎరుకల సురేష్, సూరయ్యపల్లె యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాగా ప్రత్యేక చొరవతో మంథని మండలానికి ఏడు కోట్ల 57 లక్షల నిధులను మంజూరు చేసి మంథని మండల అభివృద్ధికి కృషి చేసిన మంత్రి శ్రీధర్ బాబు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## హరిహర క్షేత్రంలో బ్రహ్మోత్సవాలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలోని హరిహర శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు.శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు బుధవారం రెండవ రోజు కొనసాగాయి. ఉదయం ప్రాతఃకాల పూజ, మూలమూర్తులకు మహాస్నాపన అభిషేకము, మంగళహారతి, మంత్రపుష్పము, స్థాపిత దేవత హవవనములు, సాయంకాలం పూజ, మంగళహారతి ,మంత్రపుష్పం హెూమం నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రవీణ్ శర్మ తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. అనంతరం అన్నదాన వితరణ చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపకులు ఎర్రబాటి రాజేశ్వరరావు హైకోర్టు న్యాయవాది అశోక్ రావు దంపతులు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు వివిధ గ్రామాల నుండి భక్తులు ఉత్సవాలను సందర్శించి స్వామి కృపకు పాత్రులయ్యారు.

## జాతర ఏర్పాట్లను పరిశీలించిన ఎసిపి.

**సూర్య ఓదెల**

కొలనూర్ గ్రామంలో నిర్వహించబడే సమ్మక్క సారక్క జాతర ఏర్పాట్లను స్థానిక పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఏసిపి కృష్ణ మాట్లాడుతూ జాతర నిర్వాహకులు ఏర్పాటు చేస్తున్న సౌకర్యాలను పరిశీలించిన ఎసిపి తగు సలహాలు, సూచనలు చేశారు. జాతరకు వచ్చే భక్తులు పోలీసుల సూచనలు పాటించాలని ప్రశాంతమైన వాతావరణంలో సమ్మక్క సారక్కను దర్శించుకు వెళ్లాలని అన్నారు. పోలీసులు చూపించిన ప్రదేశంలో వాహనాలను పార్కింగ్ చేసుకోవాలని, రోడ్లకు అడ్డదిడ్డంగా వాహనాలు పార్కు చేయవద్దని, వాహనాలు ఎట్టి పరిస్థితుల్లోనూ జాతర లోపలికి అనుమతించబడవని ప్రజలకు ఇతర భక్తులకు ఇబ్బంది కలిగించవద్దని సూచించారు. జాతర జరుగు ప్రదేశాల్లో బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని భక్తులు విలువైన వస్తువులు, గోల్డ్ జాగ్రత్తగా ఉంచుకోవాలని, మహిళల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ,ఏమైనా సమస్యలు ఉంటే డయల్ 100 ఫోన్ చేయాలని ఆయన సూచించారు. ఆయన వెంట సుల్తానాబాద్ సిఐ జగదీష్ ,పొత్కపల్లి ఎస్సై అశోక్ రెడ్ తోపాటు కొల్లూరి చందు, సామ చిన్నయ్య, సంజీవరెడ్డి , తిరుపతి ,జాతర కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో పలువురు అధికారుల బదిలీ

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థలో పనిచేసే పలువురు అధికారులను బదిలీ చేస్తూ యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది. ఎజిఎంలు శ్రీరాంపూర్ ఎస్వోటు జిఎం గా పని చేస్తున్న కందల రఘు కుమార్ ను ఆర్జీ రీజియన్ సేఫ్టీ కి, ఏపిఎ ఎస్వోటు జిఎం గా పనిచేస్తున్న డి.బైద్య ని ఆర్జీ-1 ఏరియా సేఫ్టీ ఆఫీసర్ గా, డిజిఎం లు శ్రీరాంపూర్ ఓసీపీ-2 ప్రాజెక్ట్ లో పనిచేస్తున్న వి.పురుషోత్తం రెడ్డి ని శ్రీరాంపూర్ ఎస్వోటు జీఎం గా, హైదరాబాద్ మార్కెటింగ్ అండ్ మూవ్మెంట్ లో పని చేస్తున్న తాడెబోయిన శ్రీనివాస్ ను శ్రీరాంపూర్ ఓసీపీ-2 ప్రాజెక్ట్ కు, ఆర్జీ-1 లో పనిచేస్తున్న బండి సత్యనారాయణ ను అడ్రియాల కు, ఆర్జీ-1 లో పని చేస్తున్న ఎన్.శ్రీధర్ ను శ్రీరాంపూర్ ఆర్.కె-7 ఇంక్లైన్ కు, శ్రీరాంపూర్ ఆర్.కె-7 ఇంక్లైన్ లో పనిచేస్తున్న ఎస్.సాయి ప్రసాద్ ను ఆర్జీ-1 డివిజన్ కు, మందమర్రి ఆర్.కె.పి ఓసీపీ లో పనిచేస్తున్న సిహెచ్.వెంకటేశ్వర్లు ను శ్రీరాంపూర్ ఐకె-1 ఏ కు, ఎస్ఓఎం హైదరాబాద్ లో పనిచేస్తున్న కె.కృష్ణమూర్తి ని ఎల్లందు కు, కాలరీ మేనేజర్ లు శ్రీరాంపూర్ ఐకె-1 ఏ లో పనిచేస్తున్న బి.బ్రహ్మాజీ రావు ను శ్రీరాంపూర్ ఓసీపీ-2 కు, శ్రీరాంపూర్ ఓసీపీ-2 పని చేస్తున్న సుధీర్ జయవంత్ రావు జక్కుల్వార్ ని మందమర్రి ఆర్ కె ఓసీపీ కి, అడిషనల్ మేనేజర్ లు కొత్తగూడెం ఎస్అండ్ పిసి లో పనిచేస్తున్న దొండేటి రమణ రెడ్డి ని మణుగూరు పీకే ఓసీపీ కి, హైదరాబాద్ మార్కెటింగ్ అండ్ మూవ్మెంట్ లో పనిచేస్తున్న పి.మహేందర్ రెడ్డి ని ఆర్జీ-2 డివిజన్ ఓసీపీ-3 ప్రాజెక్టుకు, కొత్తగూడెం వికె-7 ఇంక్లైన్ లో పని చేస్తున్న జరపాల శంకర్ ను కొత్తగూడెం ఎస్అండ్ పిసి కి, మణుగూరు లో పనిచేస్తున్న జి.లక్ష్మణ్ ను మణుగూరు ఎస్ఎంఎస్ ప్లాంట్ కి, డిప్యూటీ మేనేజర్ లు కార్పొరేట్ లో పనిచేస్తున్న ఏం.సునీల్ కుమార్ మణుగూరు పీకే ఓసీపీ కి, మందమర్రి లో పనిచేస్తున్న బూడిద జయంత్ కుమార్ ను అడ్రియాల గని బదిలీ చేస్తు యాజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది.




## ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ సమ్మక్క సారక్క జాతరలో సేవలు...

**సూర్య- పెద్దపల్లి రూరల్**

స్థానిక ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ విభాగం ప్రోగ్రాం ఆఫీసర్ రాజేందర్, సంపత్ ల ఆధ్వర్యంలో పెద్దపల్లి పోలీస్ నేతృత్వంలో ఎన్ఎస్ఎస్ 30 వాలంటీర్స్ పెద్దపల్లి మండలంలోని హనుమంతుని పేట సమ్మక్క సారక్క జాతర గద్దల వద్ద ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ రానున్న మూడు రోజుల సేవలు అందించనున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల సేవా కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రామస్వామి లైన్స్ క్లబ్ ఎలైట్ జోన్ చైర్ పర్సన్ సంపత్ రావు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతిలేని రియల్ వెంచర్లో హెచ్చరిక బోర్డు ఏర్పాటు..

**సూర్య-పెద్దపల్లి రూరల్**



మండలం లోని రాఘవపూర్ గ్రామంలో అనుమతి లేకుండా నిర్వహిస్తున్న రియల్ ఎస్టేట్ వెంచర్లో బుధవారం పంచాయితీ కార్యదర్శి శ్రీధర్ హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. సర్వే నెంబర్ 1116/2 లో ఏర్పాటు చేసి న రియల్ వెంచర్ లో ప్రభుత్వ అనుమతులు లేవని, ఇందులో ఎవరూ ప్లాట్లు కొని మో సపోవద్దని పంచాయితీ అధికారులు తెలిపారు. లే అవుట్ లేని వెంచర్ ప్లాట్లలో ఇండ్ల నిర్మాణాలకు గ్రామ పంచాయితీ నుండి అనుమతి ఇవ్వమని ప్రజలు గమనించాలని, ఇండ్లు నిర్మించిన కానీ కూల్చివేయబడతాయని, హెచ్చరిక బోర్డులో పేర్కొన్నారు.

## ఊరేగింపుతో గద్దెకు బయలుదేరి వెళ్లిన సారలమ్మ

**సూర్య, వీణవంక**

వీణవంక మండల కేంద్రంలోని చల్లూరు, కోర్కల్, పోతిరెడ్డిపల్లి, గంగారం గ్రామాల్లో సమ్మక్క – సారలమ్మ జాతరలో భాగంగా బుధవారం సాయంత్రం ఆయా గ్రామాల్లోని పొలిమేరల్లో గల చిలకలగట్టు చెట్ల పొదల నుండి కోయా పూజారుల డప్పు చప్పుళ్లలో శివసత్తుల పూనకాల మధ్య కోలాహలంతో సారలమ్మ తల్లి అంగరంగ వైభవంగా గద్దెల మీదికి చేరుకుంది. అమ్మవారు కొలువుదీరిన అనంతరం భక్తులు పెద్ద ఎత్తున తల్లిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో వీణవంక జాతర కమిటీ చైర్మన్ పాడి రామకృష్ణా రెడ్డి, వీణవంక జాతర ధర్మకర్త పాడి ఉదయనందన్ రెడ్డి, చల్లూరు చైర్మన్ గడ్డం కుమార్, కోర్కల్ చైర్మన్ కర్ర వినయ్ రెడ్డి, పోతిరెడ్డి పల్లి చైర్మన్ పరిపాటి గోపాల్ రెడ్డి తో పాటు కమిటీ సభ్యులు, వివిధ గ్రామాల నేతలు పాల్గొన్నారు.





## పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

### -ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య వేములవాడ**

పేద ప్రజలకు అండగా నిరంతరం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. బుధవారం వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామంలో రూ.25 లక్షలతో నిర్మిస్తున్న హెల్త్ సబ్ సెంటర్ కు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యుడు మ్యాకల రవి, రుద్రవరం సింగిల్ విండో చైర్మన్ రేగులపాటి కృష్ణదేవరావు, సెస్ డైరెక్టర్ హరి చరణ్ రావు, ఎంపిటిసి గాలిపల్లి సువర్ణస్వామి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పిల్లి కనకయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు కత్తి కనకయ్య, అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాజన్న సేవలో ఎమ్మెల్యే భూపతి రెడ్డి

**సూర్య వేములవాడ**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో బుధవారం నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గర్భాలయంలో స్వామి వారిని దర్శించుకొన్న అనంతరం స్వామివారికి కోడె మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో వారికి వేదోక్త ఆశీర్వచనం చేశారు. స్వామివారి లడ్డూ ప్రసాదం ఆలయ పర్యవేక్షకులు శంకర్ ప్రోటోకాల్ పరిరక్షకులు సిరిగిరి శ్రీరాములు అందజేశారు.

## నేటి నుండి తాండ్రియాల లో జాతర ఉత్సవాలు

**సూర్య - కథలాపూర్**

మండలంలోని తాండ్రి యాలలో నేటి నుండి శ్రీదేవి భూదేవి సామెత శ్రీ వెంకటేశ్వర స్వామీ జాతర ఉత్సవాలు %ంబతీజవఎశతీ% అవుతాయని బుధవారం ఆలయ కమిటీ అధ్యక్షుడు, మాజీ సర్పంచు గాడిల గంగా ప్రసాద్ తెలిపారు.గురువారం వాసుదేవాయ పుణ్యాహ వచనం, అంకురార్పణం, తీర్థ ప్రసాద వితరణ, శుక్రవారం ద్వాజరోహన విది, అగ్ని ప్రతిస్ట, గరుడ కళ్యాణం, శనివారం స్వామివారి సుప్రభాతం, అభిషేకం, నిత్య హెూమం, పుస్తె మట్టెలు, వస్త్రం లు, తలంబ్రాలు ఎదురు కోళ్ల మహెూత్సవం, భక్తులకు మహా అన్నదానం నిర్వహిస్థామని, ఆదివారం రథ ఆరాధాన, రథ హెూమం, రథ బలిహరణం గ్రామ పుర వీదుల గుండా కొళాటాంలతో శోభా యాత్ర మహెూత్సవం, సోమవారం మహా పూర్ణ హుతి, యాజమానుల మహాశీర్వాదాం వంటి కార్యక్రమాలు వేద పండిత అద్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ జాతర కు చుట్టు ప్రక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని వెంకటేశ్వర స్వామీ కృప కు పాత్రులు కావాలని కోరారు.

## మేడారం జాతర వెళ్తున్న భక్తులకు మంథని బస్టాండ్ లోఉచిత అన్నదాన వితరణ

**సూర్య మంథని**



మంథని పట్టణ కేంద్రంలోని టీఎస్ ఆర్టీసీ బస్ స్టేషన్ ప్రాంగణంలో బుధవారం మంథని ఆర్యవైశ్య అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో మేడారం జాతరకు వెళ్తున్న భక్తులకు ఉచిత అన్నదాన వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంలో ముఖ్య అతిథులుగా మంథని రెవెన్యూ డివిజన్ అధికారి హనుమా నాయక్ హాజరై, అన్నదాన శిబిరానికి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఇదే క్రమంలో మంథని ఎంపిపి కొండా శంకర్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ అన్నదానం మహాదానం అని, జాతర వెళ్ళే భక్తులు ఈ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అలాగే మంథని ఆర్యవైశ్య అభ్యుదయ సంఘం నాయకులు మాట్లాడుతూ దానం చేసే అవకాశం ఉంటే ఆర్య వైశ్యులు ముందుంటారు అని అన్నారు. పిలిచిన వెంటనే కార్యక్రమానికి వచ్చిన ముఖ్య అతిథులుకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మంథని మండల కాంగ్రెస్ నాయకులు, అధికారులు, మంథని ఆర్టీసీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ ఎస్ ఎస్ శిబిరం ప్రారంభోత్సవం.

**సూర్య ఓదెల**

ఓదెల మండలంలోని కనగర్తి గ్రామంలో మంగళవారం రోజు శ్రీ వాణి డిగ్రీ, పీజీ కళాశాల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని గ్రామ జడ్పీ హెచ్ఎస్ హై స్కూల్ ఆవరణలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా వచ్చిన ఎంపీపీ రేణుకా దేవి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, కాబట్టి ప్రతి ఒక్కరు ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని దానికి అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేసుకుని లక్ష్యాన్ని చేరుకోవాలని, అదేవిధంగా ప్రతి పనిని కూడా కష్టంతో కాకుండా ఇష్టంతో చేయాలని అన్నారు. జడ్పిటిసి గంట రాములు మాట్లాడుతూ సేవాభావం కొరవడిన ఈ సమాజంలో మీరు చేసే జాతీయ సేవ వలన ప్రతి ఒక్కరిలో సేవా భావం పెంపొందాలని ఆశిస్తున్నట్లు ఆయన అన్నారు . ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు రమేష్, గ్రామపంచాయతీ కార్యదర్శి సందీప్ ,కళాశాల కరస్పాండెంట్ రేకుల పల్లి శశాంక్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రావణ్, కళాశాల ప్రిన్సిపాల్ బండారి కమలాకర్, అధ్యాపకులు అంబాల కుమార్ ,సంతోష్ ,సురేష్, భరత్ ,రజిత, బాపూరావు, రాజు, సాదిక్ ,స్వామి ,శ్రీనివాస్ విద్యార్థిని విద్యార్థులు ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

**సూర్య, వీణవంక**



వీణవంక మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు తెలుగు భాష గొప్పదనం తెలిసే విధంగా ఉపన్యాసాలు, భరతనాట్యం, పాటలు, నృత్యాలు, నాటికలు, ఇంటర్వ్యూలు క్విజ్ ప్రోగ్రాంలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అద్భు తంగా ప్రదర్శించిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ బహుమతులను పాఠశాల ప్రత్యేక అధికారి లావణ్య అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారి లావణ్య, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మండల క్లబ్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు

**సూర్య,రాయికల్**

రాయికల్ మండల క్లబ్ ఆధ్వర్యంలో భీమన్న జాతరను పురస్కరించుకొని యువకులకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు క్లబ్ కార్యదర్శి కురుమ సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భీమన్న జాతరను పురస్కరించుకొని యువకుల్లో దాగి ఉన్న క్రీడా సంపత్తిని వెలికి తీయడానికి,రాయికల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఈనెల 24 నుండి 26 వరకు మండల స్థాయి వాలీబాల్,కబడ్డీ క్రీడలు నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. ఇట్టి క్రీడలకు ఎంట్రీ ఫీజు 500 రూపాయలు చెల్లించాలని,ఇట్టి పోటీల్లో పాల్గొన్న యువకులు స్థానికంగా మండల నివాసి అయి ఉండాలని, తప్పనిసరిగా ఆధార్ కార్డు వెంట తీసుకురావాలని,మండలంలో పనిచేస్తున్న ఉద్యోగులు సైతం ఇట్టి క్రీడల్లో పాల్గొనవచ్చని ఆయన తెలిపారు.ఇట్టి క్రీడలు ఇందూరి డెకరేటర్స్ మరియు సంఘమిత్ర యూత్,దాతల సహకారంతో నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు. క్రీడల్లో గెలుపొందిన ప్రథమ జట్లకు నగదు 10016,ద్వితీయ బహుమతి 5016 నగదు ప్రోత్సాహం అందివ్వడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.ఈ సమావేశంలో క్లబ్ సంయుక్త కార్యదర్శి గట్టు రమేష్ నరసయ్య,కోశాధికారి చౌడారపు లక్ష్మీనారాయణ,సాంస్కృతిక కార్యదర్శి వాసరి రవి,క్రీడా కార్యదర్శి గంప ఆనందం,కార్యవర్గ సభ్యులు కురుమ మల్లారెడ్డి,ప్రసాద్,ప్రభాకర్, తిరుపతి రెడ్డి,గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భక్తాంజనేయ స్వామి ఆలయ వార్షికోత్సవం

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

సిరిసిల్ల పట్టణంలోని గాంధీనగర్లో గల శ్రీ భక్తాంజనేయ రుక్మిణి విఠలేశ్వర స్వామి ఆలయం 33వ వార్షికోత్సవ వేడుకలు బుధవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో పద్మ బ్రాహ్మణులచే ప్రత్యేక పూజలు, ధ్వజారోహణము, అష్టోత్తర శతనామావళి పూజలు, మహాయజ్ఞము తోపాటు శ్రీ రుక్మిణి విఠలేశ్వర స్వామి వారి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. స్వామి వారి కళ్యాణం భాగంగా



భక్తులు అమ్మ వారికి ఓడి బియ్యం సమర్పించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ గుండ్లపెల్లి నీరజ పూర్ణచందర్, మాజీ మునిసిపల్ చైర్ పర్సన్ ఆడేపు రవీందర్, మాజీ కౌన్సిలర్ గుండ్లపెల్లి పూర్ణచందర్, మాజీ కౌన్సిలర్ రాపెల్లి లక్ష్మి దేవదాస్, ఆలయ కమిటీ అధ్యక్షులు వడ్లకొండ ఆనందం, కార్యదర్శి కుడిక్యాల శంకర్, ఉపాధ్యక్షులు కోడం అమర్ సభ్యులు పత్తిపాక వేణు గోపాల్, కోమాకుల ఆంజనేయులు, పంతం రవి, యేముల నారాయణ, అంకారపు జ్ఞానోభ, వావిలాల ఆనందం, మ్యాన రాంప్రసాద్, అంకారపు కృష్ణహరి, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సమ్మక్క సారక్క తల్లులు తెలంగాణ ప్రజల ఇలవేల్పు

**- చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి మండల కేంద్రంలో సమ్మక్క సారలమ్మ జాతర ప్రారంభోత్సవ కార్యక్రమంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పాల్గొన్నారు. ఇందులో భాగంగా స్థానిక హనుమాన్ దేవాలయం నుండి గద్దెల వరకు జరుగుతున్న శోభాయాత్రను శాసనసభ్యులు కమిటీ సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమ్మక్క సారక్క లు తెలంగాణ ప్రజల ఇలవేల్పు అని, తెలంగాణ సంస్కృతి ప్రతిబింభించేదే సమ్మక్క సారక్క మహా జాతర అన్నారు.అనంతరం పుర వీధులగుండా సాగిన ఊరేగింపు కార్యక్రమం అమ్మవార్ల నామ స్మరణతో భక్తజన సందోహంతో అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ గుర్రం నీరజ, ఎంపీపీ చిలుక రవీందర్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, కమిటీ సభ్యులు చీకట్ల లచ్చయ్య, సాంబయ్య, దండే రాజయ్య ,పెరుమాళ్ళ గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

## బోయినపల్లి ఎంపీపీ పై విగిన అవిశ్వాసం ..

**సూర్య బోయినపల్లి**



బారాస పార్టీకి చెందిన మండల పరిషత్ అధ్యక్షుడు పర్లపెల్లి వేణుగోపాల్ పై ఇటీవల పెట్టిన అవిశ్వాస తీర్మానం సభ్యులు హాజరు కాకపోవడంతో బుధవారం వీగిపోయింది.సొంత పార్టీతో పాటు ప్రతిపక్ష పార్టీలు ప్రవేశపెట్టిన అవిశ్వాసంతో ఎంపీపీ పర్లపెల్లి వేణుగోపాల్ చాకచక్యంగా వ్యవహరించి తన పదవిని నిలబెట్టుకున్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పై వచ్చిన అవిశ్వాసం పై ఆర్డీవో మధుసూదన్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి మండల ఎంపీటీసీ సభ్యులు ఒక్కరు కూడా హాజరు కాకపోవడంతో అవిశ్వాసం విగిపోయినట్లు ఆర్డీవో మధుసూదన్ తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీడీవో జయశీల, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

## నూతన ఎన్నిక

**సూర్య కొడిమ్యాల**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం లోని శ్రీరాములపల్లి గ్రామం లో తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం గ్రామశాఖను ఎన్నుకున్నారు. నూతన గ్రామ శాఖ అద్యక్షులుగా బండపెల్లి శంకరయ్య, ఉపాద్యాక్షులుగా బండపెల్లి తిరుపతి, ప్రధాన కార్యదర్శి గా బండ ెఎల్లి నర్సయ్య,కోశాధికారిగా దోమకొండ ఉదయ్ కుమార్, ఆర్గనైజింగ్ డైరెక్టర్ గా బండపెల్లి లక్ష్మీరాజం, గౌరవ అధ్యక్షులుగా బండపెల్లి అంజన్ కుమార్, సలహాదారులుగా బండపెల్లి బాలయ్య,బండపెల్లి రాజయ్య, మ్యాక శేఖర్, ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది. సీనియర్ నాయకులు బండ పెల్లి లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఎన్నికను అందరి సహకారం తోటి నిర్వహించారు.

## పలు వేడుకల్లో పాల్గొన్న వేములవాడ ఎమ్మెల్యే

**సూర్య - కథలాపూర్**



మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు. అంబారిపేట గ్రామం లో మండల బీసీ సెల్ మండల అధ్యక్షుడు అల్లకొండ లింగం గౌడ్ కుమారుని నిశ్చితార్థ%శీ%, భూషణ్ రావు పేట వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వదువరుల్ని ఆశీర్వదించారు. ఈ సందర్బంగా కాంగ్రేస్ నాయకులు పీసీసీ కార్యవర్గ సభ్యుడు తోట్ల అంజయ్య, బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షుడు అజీమ్, మండల అధ్యక్షుడు కాయితీ నాగరాజు, అల్లూరి దేవ రెడ్డి, వేగ్యారపు శ్రీహరి, వెలిచాల సత్య నారాయణ,జవ్వాజి ఆదిరెడ్డి,జవ్వాజి రవి, మాజీ సర్పంచులు కూన సులోచన - శ్రీనివాస్,గడ్డం స్వామీ రెడ్డి,వాకిటి రాజరెడ్డి ఉన్నారు.

## ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్ విజయవంతం.

**- ఎస్ ఎఫ్ ఐ జిల్లా మంద అనీల్ కుమార్.**

**సూర్య, ఇల్లంతకుంట**



విద్యార్థులను పరీక్షలకు మానసికంగా సన్నద్ధం చేసేందుకు ఈ టాలెంట్ టెస్ట్ ఉపయోగ పడుతుందని గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభరాణి అన్నారు.బుధవారం మండల కేంద్రం లోని గురుకుల పాఠశాల విద్యార్థులకు ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించే టాలెంట్ టెస్ట్ ప్రశ్న పత్రాన్ని అవిష్కరించిన అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలకు సన్నద్ధం కావాలని, మానసికంగా దృఢంగా తయారయ్యేందుకు ఇటువంటి టాలెంట్ టెస్ట్ లు ఉపయోగపడతాయని ఎస్ఎఫ్ఐ నిర్వహిస్తున్న టాలెంట్ టెస్ట్ అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మంద అనిల్ కుమార్ మాట్లడుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించే టాలెంట్ టెస్ట్ విజయవంతం అయ్యిందని మండలంలోని ప్రభుత్వ ,ప్రైవేటు పాఠశాలలో విద్యార్థులు ఎస్ఎఫ్ఐ నిర్వహించే టాలెంట్ టెస్ట్ ను ఉపయోగించుకున్నారని రానున్న పబ్లిక్ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేసి వారి లోపల ఉన్న భయాన్ని పోగొట్టేందుకే ఎస్ఎఫ్ఐ ప్రతి సంవత్సరం ఇలాంటి టాలెంట్ టెస్ట్ పదవ బహుమతులు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష,కార్యదర్శి పెండెల ఆధిత్య, సొల్లుసాయి కుమార్, అమర్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వ్యవసాయ క్షేత్రంలో "పొలాస" విద్యార్థినులు.

**సూర్య, ఇల్లంతకుంట**

వ్యవసాయ కళాశాల తరగతి గదిలో పుస్తకాలలోని జ్ఞానాన్ని అభ్యసించి మండలం లోని పొత్తురు గ్రామమం లోని వ్యవసాయ క్షేత్రస్థాయి అధ్యాయనానికి పొలాస విద్యార్థిని లు పాల్గొన్నారు. తరగతుల్లో చదిచిన చదువు కార్యరూపం దాల్చెలా అధ్యయనం మొదలు పెట్టి,గ్రామీణ వ్యవసాయ రైతులతో మమకమవుతూ, స్నేహతుడిలా మారి సేద్య విధానాలను తెలుసుకోవడమే కాకుండా వీరు రైతులకి సేద్య పాఠాలపై అవగాహన కల్పిపిస్తూ తెలుసుకున్నారు. అనంతరం రైతు వేదికలో గ్రామీణ భాగస్వామ్య విశ్లేషనాత్మక తులన%శీ%ను నిర్వహించారు. సామాజిక వనరులు, ఆర్థిక వనరులు, సమస్యల చెట్టు, సంపద ర్యాంకింగ్, కాలానుగుణ పట్టిక, వ్యవసాయి చీడ పీడల చక్రం, మ్యాట్రిక్స్ ర్యాంకింగ్, ప్రిఫరెన్స్ ర్యాంకింగ్ పటాలను ముగ్గులతో వేసి గ్రామీణ ప్రజలకు వివరించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారిణి దొడ్ల లతశ్రీ, వ్యవసాయ కళాశాల విద్యార్థినులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా గంగమ్మ తల్లికి బోనాలు పండుగ

**సూర్య,రాయికల్**



పట్టణంలోని పెద్ద చెరువు గట్టుపై కొలువుదీరిన గంగమ్మ తల్లికి రాయికల్ చర్ల కొండాపూర్ గ్రామ మహిళలు ఘనంగా బోనాలు సమర్పించారు. గంగపుత్ర సహకార సంఘం ఆధ్వర్యంలో బోనాల పండుగ ఘనంగా జరిగింది.రాయికల్ గంగపుత్ర సొసైటీ ఆధ్వర్యంలో గంగమ్మ జాతర చివరి ఘట్టమైన బోనాల సమర్పణ సందర్భంగా భీమన్న వాడ,గుడికోట వాడ,హనుమాన్ వాడ చెర్ల కొండాపూర్,పల్లె సొసైటీ లోని వాడల 500 మహిళలు బోనాలు వండుకొచ్చి ఊరేగింపుగా దేవాలయం వద్దకు తరలివచ్చి బోనాలను నైవేద్యంగా గంగమ్మకు సమర్పించారు. తమ పిల్ల పాపలు చెరువులోని చేపల వ్యాపారం బాగుండాలని ఆశిస్తూ బోనాలను సమర్పించినట్లు మహిళలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు తోపారపు రవీందర్,యువజన సంఘం అధ్యక్షుడు కల్లేడ ధర్మపురి,కౌన్సిలర్ కల్లేడ సునీత చర్ల కొండాపూర్ మాజీ సర్పంచ్ ఆర్మూరి లక్ష్మీనారాయణ, మహిళ సొసైటీ అధ్యక్షురాలు కల్లేడ లత, దువక పద్మ,సభ్యులు రమ ,లక్ష్మి, భాగ్య,సంఘ నాయకులు భుమేష్, శేకర్, రమేష్, రాజేందర్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.




## నాంపల్లి గుట్ట ఆలయంలో 'ఆది' పూజలు

**సూర్య వేములవాడ**



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దత్తత ఆలయం నాంపల్లి గుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామీ దేవాలయంలో బుధవారం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామి వారిని దర్శించుకున్న అనంతరం ఆలయ అర్చకులు వేదోక్త ఆశీర్వదించారు.

## ఆనంతపల్లి గ్రామ వాసికి ఉత్తమ అధికారిగా గుర్తింపు

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండలం అనంతపల్లి గ్రామానికి చెందిన కన్నం సురేష్ తండ్రి హన్మయ్య మైనింగ్ ఇంజనీరింగ్ లో డిగ్రీ పట్టపొంది సింగరేణి కంపెనీ లో ఉద్యోగం పొంది 2007 లో కేంద్ర ప్రభుత్వ సంస్థ తో అయిన విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ లో ఉద్యోగం సంపాదించారు. మైనింగ్ డిపార్ట్మెంట్ 20023-24 సంవత్సరానికి చేసిన సేవలకు జవహర్ లాల్ నెహ్రూ అవార్డుకు ఎంపికయినారు %=×చీూ-ఃూా% ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని సీఎం సిఎండి చేతుల మీదుగా అవార్డు తీసుకున్న సందర్భంగా అనంతపల్లి గ్రామస్తులు ,బంధువులు హర్షం వ్యక్తం చేశారు.

## కొడిమ్యాల మండలాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య కొడిమ్యాల**

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం లో బుధవారం రోజు పలు గ్రామాలలో ఒక కోటి అరవై ఒక లక్షల రూపాయల సీసీ రోడ్లు, డ్రైనేజీల తో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలకు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం శంకుస్థాపన చేసారు.ఈ సందర్భంగ ఎమ్మెల్యే మాట్లాడుతు కొడిమ్యాల మండలాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తా అని అన్నారు.మండలం లోని సూరంపేట గ్రామం లో మున్నూరు కాపు కుల సంఘం భవనం ప్రారంభోత్సవం చేసి సీసీ రోడ్డు కు శంకుస్థాపన చేసారు. కోనాపూర్ గ్రామం లో సీసీ రోడ్లు కు శంకుస్థాపన చేసారు.డబ్బుతిమ్మయ్యపల్లి గ్రామం లో సీసీ రోడ్డుకు శంకుస్థాపన సంద్రాలపల్లి గ్రామం లో సీసీ రోడ్డు కు కొడిమ్యాల గ్రామం లో సీసీ రోడ్లకు శంకుస్థాపన కొండాపూర్ గ్రామం లో సీసీ రోడ్డుకు బొల్లంచెరువు గ్రామం లో సీసీ రోడ్డు కు రామకిష్టాపూర్ గ్రామం లో సీసీ రోడ్డుకు చెప్యాల గ్రామం లో సీసీ రోడ్డుకు పూడూరు గ్రామం లో సీసీ రోడ్డుకు నమిలికొండ గ్రామం లో సీసీ రోడ్డు కు శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమం లో తహసీల్దార్ రాజమణి,ఎంపీడీవో స్వరూప,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలివేరి నారాయణ గౌడ్, పిసిసి కార్యదర్శి గోగూరి మహిపాల్ రెడ్డి,సీనియర్ నాయకులు పిడుగు ప్రభాకర్ రెడ్డి,మల్లిఖార్జున్ రెడ్డి, గడ్డం చంద్రమోహన్ రెడ్డి, నాగభూషన్ రెడ్డి, ఎంపిటిసిలు జగన్ మోహన్ రెడ్డి,రాజేశ్వరీ, జీవన్ రెడ్డి,దూమాల నర్సయ్య,నాయకులు,కార్యకర్తలు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# వేతనాలు రాక ఉపాధి హామీ సిబ్బంది విలవిల...?

**సూర్య జూలపల్లి**

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో ద్యోగులకు రెండునెలలు దాటిన వేతనాలు రాక విలవిలలాడుతున్నట్లు ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి కేంద్ర ప్రభుత్వం నిధుల కొరత విధించడంతో వీరి జీతాలు ఆలస్యం అవుతున్నట్లు సమాచారం. మండలంలో సిబ్బందిని పరిశీలిస్తే ఏపివో, టెక్నికల్ అసిస్టెంట్, కంప్యూటర్ ఆపరేటర్, అటెండర్,8మంది ఫీల్డ్ అసిస్టెంట్లు పనిచేస్తున్నారు.గ్రామ పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం 80 శాతం వాటా, రాష్ట్ర ప్రభత్వం 40 శాతం వాటా కలిపి గ్రామ పంచాయతీలకు నిధులు జమ చేస్తున్నారు. ప్రభుత్వ పథకాలు అన్నిటికి ఉపాధి హామీ నిధులను వాడుకుంటుందని ఆరోపణలు ఉన్నాయి. ఉపాధి హామీ సిబ్బందికి కేవలం 6శాతం నిధులను మాత్రమే కేటాయిస్తున్నారు. ఉపాధి హామీ టెక్నికల్ సిబ్బందికి ప్రభుత్వం నెల నెల జీతాలు ఇవ్వకపోవడంతో వారి కుటుంబాల ఆరోగ్య పరిస్థితి, ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్లు సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికార యంత్రాగం స్పందించి వారి వేతనాలు సకాలంలో చెల్లించాలని ఉద్యోగులు కోరుచున్నారు.

**వేతనాలు రెగ్యులర్‌గా చెల్లించాలి**

**- సందెవేని మల్లేశం**



ఫీల్డ్ అసిస్టెంట్లు యూనియన్ మండలాధ్యక్షులు మండలంలో పనిచేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లకు రెగ్యులర్‌గా వేతనాలు చెల్లించాలని మండలఫీల్డ్ అసిస్టెంట్ల యూనియన్ అధ్యక్షులు కోరారు.మండలంలో 8 మంది,ఫీల్డ్అసిస్టెంట్లు పనిచేస్తున్నారని తెలిపారు.పని భారం పెరిగిన కూడా పని చేస్తున్నామన్నారు. చాలీ చాలనీ వేతనాలతో కుటుంబాలను పోషించు కోలేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నట్లు ఇచ్చే కొద్దిపాటి జీతాలు కూడా సక్రమంగా ఇవ్వడం లేదని లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నూతన ప్రభుత్వమైన ఉపాధి హామీ సిబ్బంది,ఫీల్డ్ అసిస్టెంట్ల బాధలను అర్థం చేసుకుని వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాన్నికోరారు.

**పనికి తగ్గ వేతనం చెల్లించాలి: ఎరవెల్లి ముత్యంరావు**

**సిఐటియు పెద్దపల్లి జిల్లా కార్యదర్శి**



యూపీఏ గవర్నమెంట్ లో ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో టెక్నీకల్ సిబ్బందిని, కూలీలను నియమించిందన్నారు. ఈ పథకం ప్రారంభంలో అటు కూలీలకు సిబ్బందికి ఎలాంటి లోటు లేకుండా నిధులు వచ్చినప్పటికీ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాగానే ఉపాధి హమీకి నిధుల కోత విధించిందన్నారు. దీంతో సిబ్బందికి జీతాలు సకాలంలో ఇవ్వకుండ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు. పనికి తగ్గవేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు ఇటీవల ఆదేశించిన కేంద్ర ప్రభుత్నం పెడచెవున పెడుతుందన్నారు. ఉపాధి నిధులను ఇతర సంక్షేమ పథకాలకు దారిమల్లించి చివరికి సిబ్బంది జీతాలు కూడా సకాలంలో చెల్లిం చలేకపోతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో ఏపివోలు,టెక్నికల్ సిబ్బందికి వెంటనే వేతనాలు చెల్లించుటకు జిల్లా అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లాలో వేల సంఖ్యలో ఉన్న ఉపాధి కూలీల మాస్టర్లను, వివరాలను నమోదు చేయడం ఆపరేటర్లకు కష్టతరంగా మారిందన్నారు. కొత్త కొత్త యాప్ లతో ఫీల్డ్ అసిస్టెంట్లకు,సిబ్బందికి తలనొప్పిగా మారిందన్నారు.అయినా ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు పనిచేస్తున్నారాని పేర్కొన్నారు. నెల మొత్తం పనిచేసిన జీతం సరైన సమయానికి రాకపోతే వాళ్ల బాధలు చెప్పరానివని ఇప్పటికైనా ప్రభుత్వం ప్రతినెల వేతనాలు చెల్లించి టెక్నికల్ సిబ్బందిని, ఆపరేటర్లను ఫీల్డ్ అసిస్టెంట్లను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల సీఐటీయూ జిల్లా ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

**ఉపాధి హామీ సిబ్బంది సమస్యల పరిష్కారానికి కృషిచేస్తాం.**

**- జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణ శ్రీ**



మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం సిబ్బందికి సంబంధించి జీతాలు విడుదల కాకపోవడం పెద్దపల్లి జిల్లాకు మాత్రమే సంబంధం చింది కాదని రాష్ట్ర ప్రభుత్వం నుండి నేరుగా సిబ్బందికి ఆన్లైన్ విధానంలో వారి ఖాతాలకే జమవుతాయని జిల్లాలో సిబ్బంది సమస్యలు డిఆర్డిఓను తెలుసుకొని పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు.

# గీత కార్మిక వృత్తి ప్రమాదకరం

## - ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



**సూర్య జగిత్యాల**

గీత కార్మిక వృత్తి అత్యంత ప్రమాదకరమైనదని, అయినప్పటికీ ఉపాధి కొరకు గీత వృత్తిపై ఆధారపడి వారు వారి కుటుంబాలను పోషించుకుంటారని పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. జగిత్యాల రూరల్ మండలం కల్లెడ గ్రామంలో బుధవారం రేణుక ఎల్లమ్మ దేవి బోనాల పండుగలో పాల్గొని ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి 3 సంవత్సరాలకు ఒకసారి ఆరాధించుకునే విధంగా ఈ పండుగను పెద్ద ఎత్తున జరుపుకోవడం ఆనవాయితీ అన్నారు. గీత కార్మికులకు సంబంధించి ప్రభుత్వ పరంగా కల్పింప చేయబడే సంక్షేమ కార్యక్రమాలు ప్రభుత్వపరంగా వారికి స్థలాల కల్పననే కానీ తాటి ఈత చెట్లు పెంపు కావాల్సిన అటువంటి చెట్ల సరఫరా నీటి సరఫరా వారి వృత్తిపై వారికే ఆధిపత్యం ఉండే విధంగా ప్రమాదం జరిగినప్పుడు ఆ కుటుంబానికి ఆదుకోవడానికి కూడా ప్రభుత్వ పరంగా చర్యలు చేపట్టడానికి తగు ప్రయత్నం చేస్తా అన్నారు. కల్లెడ గ్రామానికి చెందిన గీత కార్మికులతో ఉన్నటువంటి అనుబంధం ఈనాటిది కాదు నేను ప్రజా జీవితంలో 40 సంవత్సరాలు గడుస్తుంది ఈ 4 దశాబ్దాలుగా నా వెన్నంటి అన్ని విధాలుగా అండదండలుగా ఉంటున్న గీతా కార్మికులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు

### జాతరలో ప్రత్యేక పూజలు చేసిన

# ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ దంపతులు

**సూర్య-గోదావరిఖని:**



పట్టణంలోని గోదావరి నది ఒడ్డున వెలిసిన సమ్మక్క-సారలమ్మ వనదేవతల జాతర ప్రారంభోత్సవ కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ ఆయన సతీమణి మనాలి ఠాకూర్ తో కలిసి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అమ్మవార్లకు ఎమ్మెల్యే తన నిలువెత్తు బుట్ట బంగారం సమర్పించారు. అనంతరం వన దేవతలకు మొక్కులు చెల్లించుకునేందుకు వచ్చే భక్తులకు ఆయురారోగ్యాలతో పాటు సుఖసంతోషాలు ప్రసాదించి వారి పిల్ల పాపలను చల్లంగా చూడు తల్లి అంటూ ఆయన మొక్కులు చెల్లించుకున్నారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి కుంభమేళా లాగా జరిగే వనదేవతల జాతర నిజంగా చాలా ఆధ్యాత్మికమైన జాతర అని సమ్మక్క-సారలమ్మలను దర్శించుకోవడం అంటే ప్రకృతి మాత ఆశీర్వచనాలు తీసుకోవడం లాంటిదని అన్నారు. ఇక్కడి జాతరకు వచ్చే భక్తులకు అన్ని రకాల సదుపాయాలు కల్పించాలని సంబంధిత అధికారులకు, జాతర కమిటీ వారిని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ రావడం జరిగిందని, భక్తులకు ఏవైనా ఆటంకాలు ఎదురైతే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని కోరారు. ఇంకా ఈ కార్యక్రమంలో నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, పలువురు కార్పొరేటర్లు, జాతర నిర్వాహకులు, కాంగ్రెస్ పార్టీ దాని అనుబంధం సంఘాల నాయకులు పాల్గొన్నారు. అనంతరం ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో జరిగిన విద్యార్థుల ఫేర్వెల్ పార్టీ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ పాల్గొని మాట్లాడుతూ యువత చేతుల్లోనే దేశ భవిష్యత్తు ఉందని, దేశం నిర్మాణంలో యువత భాగస్వామ్యం కావాలని కోరారు. విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగితే గురువులకు గౌరవంతో పాటు తల్లిదండ్రుల ఆకాంక్షలను నెరవేర్చినమరవుతారని అన్నారు.



### ప్రారంభమైన

# సమ్మక్క సారలమ్మ జాతర

## - మొదటిరోజు మీర్జంపేటలో కంకవనం

## - పెగడపల్లి, పెద్దరాతుపల్లి లో గద్దెకు చేరిన సారలమ్మ

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

తెలంగాణ ప్రజల ఆరాధ్య దైవమైన శ్రీ సమ్మక్క సారలమ్మ ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. కాల్వశ్రీరాంపూర్ మండలంలోని మీర్జంపేట, పెగడపల్లి, పెద్దరాతుపల్లి గ్రామాల్లో జాతర ఉత్సవాల మొదటి రోజు లో భాగంగా కోయ పూజారుల చే బండ దేవతల నుండి కంక వనాన్ని గ్రామస్తులు, యువకులు జాతర ఉత్సవ కమిటీ అంగరంగ వైభవంగా డప్పు చప్పుళ్ళ మధ్య శివశక్తుల నృత్యాల మధ్య గ్రామ పురవీధుల గుండా కంక వనాన్ని తీసుకోవచ్చి సమ్మక్క సారక్క గద్దె లపై ప్రతిష్టించారు. ఈ వేడుకల్లో గ్రామస్తులు యువకులు ప్రజా ప్రతినిధులు జాతర కమిటీ సభ్యులు పాల్గొని కంక వనాన్ని పట్టుకుని నృత్యాలు చేస్తూ ఆనందోత్సవాల మధ్య గడిపారు. అదేవిధంగా కోయ పూజారులచే పెగడపల్లి, పెద్దరాతుపల్లి గ్రామాల్లో ఆలయం నుండి సారలమ్మను డప్పు చప్పులతో, శివశక్తుల పూనకాలతో యువకుల ఆనందోత్సవాల మధ్య సారలమ్మను గద్దెకు తీసుకొచ్చి ప్రతిష్టించారు. కంకవనం, సారలమ్మ ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎస్సై ఓంకార్ యాదవ్, తన సిబ్బంది తో తగు చర్యలు తీసుకున్నారు. జాతర ఉత్సవాలను స్థానిక తాహాసిల్దార్ ఎండి జాహెద్ పాషా పరిశీలించారు, మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు గాజనవేన సదయ్య, మాజీ సర్పంచ్ మాదాసి సతీష్ లు సారలమ్మ ను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ఈ



కార్యక్రమంలో జాతర కమిటీ చైర్మన్ లు ఉయ్యాల అశోక్, శ్రీపతి మొగిలయ్య గౌడ్,అభివృద్ధి కమిటీ చైర్మన్ ఉయ్యాల సుమన్, ఎంపీటీసీ లు గూడేపు జనార్ధన్ రెడ్డి, సుముఖం నిర్మల మల్లారెడ్డి,మాజీ సర్పంచ్ లు పుప్పాల నాగార్జున రావు, అరెల్లి సుజాత రమేష్, ఓరుగంటి కొమురయ్య గౌడ్, సిరికొండ కొమురయ్య, అయిత శ్రీనివాస్, నక్కల రాజమల్లు,మాజీ ఎంపిటిసి పోచాల సదానందం, జాతర కమిటీ వైస్ చైర్మన్ మూల రాజు, కోశాధికారి కెక్కెర్ల రాజమల్లు, అభివృద్ధి కమిటీ కోశాధికారి రామిడి వెంకట్ రెడ్డి,కమిటీ సభ్యులు, గ్రామస్తులు వీరగోని సదయ్య గౌడ్, చిలువేరు గణపతి, జంగా సుఖేందర్ రెడ్డి, చలిగంటి రామచంద్రం, నక్కలగిరి, గోపగోని రాజయ్య గౌడ్, ఉయ్యాల నరేష్, ఉయ్యాల రాజసాబ్, తిప్పని తిరుపతి, పుల్లూరి సదానందం, పుల్లూరి రాజయ్య, పుల్లూరి రవికుమార్, పుల్లూరి సాగర్, జంగా తిరుపతి రెడ్డి, జంగ రమణారెడ్డి, నక్కల కొమురయ్య, సిరికొండ అశోక్, ఉయ్యాలసాగర్, కొండా శ్రీనివాస్, జాతర కమిటీ సభ్యులు, యవకులు, మహిళాలు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

